విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శుక్రవారం 24 మే 2024 8పేజీలు

వైభవంగా....

గోవిందుడి రథోత్సవం

విశాలాంధ్ర - తిరుపతి :

తిరుపతి శ్రీ గోవిందరాజస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఎనిమిదో రోజైన గురువారం రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.ఉదయం 6.35 గంటలకు ప్రారంభమైన రథోత్సవం కర్ణాల వీధి, బేరి వీధి, గాంధీరోడ్డు మీదుగా తిరిగి ఆలయ రథమండపానికి చేరుకుంది. పెద్ద సంఖ్యలో భక్తులు గోవిందనామస్మరణ చేస్తూ రథాన్ని లాగారు. భక్తులు అడుగ డుగునా టెంకాయలు కొట్టి స్వామివారికి కర్పూర హారతులు సమర్పించారు.ఆత్మ రథికుడు, శరీరమే రథం, బుద్ధి సారథి, మనసు పగ్గం, ఇంద్రియాలే గుర్రాలు, విషయాలే వీధులు. ఈ రీతిలో శరీరాన్ని రథంతో పోల్చడంతో స్థూల శరీరం వేరని, సూక్ష్మ శరీరం వేరని, ఆత్మ అందుకు భిన్నమనే ఆత్మానాత్మ వివేకం కలుగుతుంది.

- తరువాయి 2లో

కౌంటింగ్ ఏర్పాట్లు

నిబంధనల మేరకు చేపడుతున్నాం

: కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్

విశాలాంధ్ర - తిరుపతి: కౌంటింగ్ సన్నద్ధతపై చేపడుతున్న ఏర్పాట్లపై రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర చీఫ్ ఎలెక్టోరల్ అధికారి మరియు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా వర్చువల్ విధానంలో సమీక్ష నిర్వహించి దిశా నిర్దేశం చేయగా తిరుపతి జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి తిరుపతి కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి ప్రవీణ్ కుమార్ సంబంధిత అధికారులతో కలిసి హాజరై మాట్లాడుతూ తిరుపతి జిల్లా ఎన్నికల కౌంటింగ్

2లో

స్ట్రాంగ్ రూముల వద్ద అనునిత్యం

అప్రమత్తం

- జిల్లా జాయింట్ కలెక్టర్

విశాలాంధ్ర -చిత్తూరు : స్ట్రాంగ్ రూముల వద్ద అనునిత్యం అప్రమత్తంగా ఉండాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు పేర్కొన్నారు గురువారం చిత్తూరు నగరంలోని మురకంబట్టు సమీపం లోని ఎస్.వి సెట్ లో సాధారణ ఎన్నికల దృష్ట్యా ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములను, కౌంటింగ్ కేంద్రాలను,పోస్టల్ బ్యాలెట్,మీడియా సెంటర్ ,సిడి స్ట్రాంగ్ రూములను జిల్లా జాయింట్ కలెక్టర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లా డుతూ సార్వత్రిక ఎన్నికలు -2024కు కౌంటింగ్

2లో

ప్రభుత్వ బడుల్లో...

ప్రమాణాలేవీ...?

నాడు-నేడుకు రూ.వందల కోట్లు

రోజుకో కొత్త సిలబస్.. పూటకో ట్యాబ్

విద్యార్థులు, ఉపాధ్యాయుల్లో గందరగోళం

'పాఠశాలలకు రంగులేస్తున్నాం... టోఫెల్, సీబీఎస్ సీ, ఐబీ ప్రవేశపెడుతున్నాం... ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్స్ బిగించాం... ట్యాబ్ లు ఇస్తున్నాం... గోరుముద్ద తినిపిస్తున్నాం...' ఇదీ ముఖ్యమంత్రి జగన్ ఐదేళ్లలో పదే పదే కొట్టిన ఊదర. అలాగైతే ప్రభుత్వ విద్యార్థి ప్రైవేటు విద్యార్థిని మించిపోవాలి. కనీసం సరిసమానం కావాలి. కానీ అలా జరగలేదు. ఈ ఐదేళ్లలో ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేటుకు వలసలు ఎక్కువయ్యాయి. ప్రతి ఏడాది ఫలితాలు కూడా ప్రభుత్వం తీరును వెక్కిరించే విధంగా ఉంటున్నాయి. ఈసారి కూడా అదే జరిగింది.

వార్త 2లో

అశ్వవాహనంపై ...

కల్కి అలంకారంలో గోవిందరాజస్వామి

విశాలాంధ్ర - తిరుపతి:

తిరుపతి శ్రీ గోవిందరాజ స్వామి బ్రహ్మోత్సవాల్లో గురు వారం రాత్రి 7 గంటలకు కల్కి అలంకారంలో అశ్వవా హనంపై స్వామి విహరించి భక్తులను అనుగ్రహిం చారు. వాహనం ముందు గజరాజులు నడుస్తుండగా, భక్తజన బృం దాల కోలాటాలు, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా జరిగింది.

వార్త 2లో

స్మార్ట్ సిటీ పనులను

వేగవంతం చేయాలి

వార్త 8లో

గోవిందుడి రథోత్సవం

(మొదటి పేజీ తరువాయి) రథోత్సవంలో తత్త్వజ్ఞానమిదే.అనంతరం ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు శ్రీదేవి భూదేవి సమేత శ్రీ గోవిందరాజ స్వామి, నమ్మాళ్వార్ల వారి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, పలురకాల పండ్లరసాలతో అభిషేకం చేశారు.సాయంత్రం 5.30 నుండి 6 గంటల వరకు స్వామివారికి ఊంజల్‌సేవ జరగనుంది. రాత్రి 7 నుండి 9 గంటల వరకు అశ్వ వాహనంపై స్వామివారు భక్తులకు దర్శనమివ్వనున్నారు. రథోత్స వంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి, ఎఫ్‌ఎ అండ్ సిఏవో శ్రీ బాలాజి, సిఈ శ్రీ నాగేశ్వరరావు, ఎస్ ఇ-2 శ్రీ జగదీశ్వర్‌రెడ్డి, డిప్యూటీ ఈవో శ్రీమతి శాంతి, ఈఈ శ్రీ మల్లిఖార్జున ప్రసాద్, సూపరిండెండెంట్ శ్రీ నారాయణ, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీ రాధా కృష్ణ, ఇతర ఇంజినీరింగ్ అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.మే 24న చక్రస్నానం :శ్రీ గోవిందరాజస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మే 24న శుక్రవారం ఉదయం 8 నుండి 9.30 గంటల వరకు కపిలతీర్థం (ఆళ్వార్ తీర్థం)లో చక్రస్నానం వైభవంగా జరుగనుంది. ఇందుకోసం ఉదయం 4.30 గంటలకు స్వామి, అమ్మవార్లు తిరుచ్చిపై, చక్రతాళ్వార్ పల్లకీలో కపిలతీర్థానికి ఊరేగింపుగా బయల్దేరతారు. చక్రస్నానం అనంతరం పిఆర్.తోటకు వేంచేపు చేసి సాయంత్రం 6 గంటలకు తిరిగి ఆలయానికి చేరుకుంటారు.

నిబంధనల మేరకు చేపడుతున్నాం

(మొదటి పేజీ తరువాయి) సజావుగా జరిగేలా నిబంధనల మేరకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు సిఈఓ విసి నందు కలెక్టరు హాజరై మాట్లాడుతూ కౌంటింగ్ సూపర్వైజర్లు, కౌంటింగ్ సహాయకులు, మైక్రో అబ్జర్వర్లు కు విధుల కేటాయింపు కొరకు ఫస్ట్ ర్యాండమైజేషన్ ఈనెల మే26 న, రెండవ రాండమైజేషన్ జూన్ 3 తారీఖున అబ్జర్వర్ సమక్షంలో చేపట్టడం జరుగుతుందని తెలిపారు. 22 మే బుధవారం నాడు కౌంటింగ్ విధులకు హాజరయ్యే సిబ్బందికి మొదటి దశ శిక్షణ కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. మీడియా సెంటర్ ఏర్పాటు చేపడుతున్నామని, తగినంత కేంద్ర బలగాలు రావడం జరిగిందని, స్ట్రాంగ్ రూం, కౌంటింగ్ కేంద్రం వద్ద, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణము ఎంట్రీ వద్ద భద్రత ఏర్పాట్లను చేశామని తెలిపారు. 90 సీసీ కెమెరాలు ఏర్పాటుతో, స్ట్రాంగ్ రూము దాని చుట్టుపక్కల పరిసర ప్రాంతాలు కవర్ అయ్యేలా ఏర్పాటు చేశామని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు నాలుగో తేదీన సాయంత్రం నాలుగు కల్లా పూర్తయ్యేలా ఏర్పాట్లు చేపడుతున్నామని,ఈవీఎం కంట్రోల్ యూనిట్ల ఓట్ల లెక్కింపు కూడా ఆలోపు పూర్తి చేస్తామని తదనుగునంగా ఏర్పాట్లు చేస్తున్నామని, తిరుపతి పార్లమెంటు నియోజక వర్గ పోస్టల్ బ్యాలెట్ 15 టేబుల్ ఏర్పాటుతో 3 రౌండ్లలో పూర్తి చేసేలా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. సీసీటీవీ కెమెరాలు వద్ద అభ్యర్థులు లేదా వారి ఏజెంట్లు పరిశీలించేలా ఏర్పాటు చేశామని తెలిపారు. ఈసిఐ, సిఈఓ ఏపీ వారి మార్గదర్శకాల మేరకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ గారు సిఈఓ కు వివరించారు.

కల్కి అలంకారంలో శ్రీ గోవిందరాజస్వామి

(మొదటి పేజీ తరువాయి) భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకు న్నారు. ఉపనిషత్తులు ఇంద్రియాలను గుర్రాలుగా వర్ణిస్తు న్నాయి. అందువల్ల అశ్వాన్ని అధిరోహించిన పరమాత్మ ఇంద్రియ నియామకుడు. పరమాత్మను అశ్వ స్వరూపంగా కృష్ణయజుర్వేదం తెలియజేసింది. స్వామి అశ్వవాహనంపై కల్కి స్వరూపాన్ని ప్రకటిస్తూ కలిదోషాలకు దూరంగా ఉండాలని నామ సంకీర్తనాదులను ఆశ్రయించి తరించాలని ప్రబోధిస్తున్నారు. వాహన సేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి, ఎఫ్ ఎ అండ్ సిఏవో శ్రీ బాలాజీ, ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి శాంతి, సూపరింటెండెంట్ శ్రీ మోహన్ రావు, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీ ధనంజయులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

(మొదటి పేజీ తరువాయి) కేంద్రంగా వున్న ఎస్‌వి సెట్‌నులో స్ట్రాంగ్ రూముల వద్ద భద్రతా పరంగా నిత్యం అప్రమత్తంగా ఉండాలని తెలిపారు.కౌంటింగ్ వరకు అనునిత్యం అప్రమత్తంగా ఉంటూ గట్టి బందోబస్తు నిర్వహించాలన్నారు. పుంగనూరు, నగరి,జీడి నెల్లూరు, చిత్తూరు,పూతల పట్టు, పలమనేరు,కుప్పం అసెంబ్లీ పార్లమెంటు నియోజక వర్గాలకు విడివిడి గా కౌంటింగ్ కు సంబంధించిన చేసిన ఏర్పాట్లు ను పరిశీలించి పక్కా గా బ్యారికేడింగ్ వ్యవస్థ వుండాలనన్నారు. పంచాయితీ రాజ్,ఆర్ అండ్ బి అధికారులు సమన్వయం తో బ్యారికేడింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయాలన్నారు.ఈ సందర్భంగా పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి స్ట్రాంగ్ రూములను, కౌంటింగ్ కేంద్రాలను, పోస్టల్ బ్యాలెట్, సిడి స్ట్రాంగ్ రూములను జిల్లా జాయింట్ కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమం లో పూతలపట్టు రిటర్నింగ్ అధికారి చిన్నయ్య, చిత్తూరు మునిసిపల్ కమిషనర్ అరుణ, మెటీరియల్ మేనేజ్మెంట్ నోడల్ అధికారి షణ్ముగం, చిత్తూరు తహసిల్దార్ శ్రీనివాసులు రెడ్డి, సంబంధింతఅధికారులు, తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు

విశాలాంధ్ర - చిత్తూరు : జిల్లాలోశుక్రవారం నుంచి నిర్వహించనున్న ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు చిత్తూరు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి (డిఐఈఓ) సయ్యద్ మౌలా తెలిపారు. గురువారం చిత్తూరు నగరంలోని తన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఈనెల 24వ తేదీ నుండి ఈనెల 31వ తేదీ వరకు చిత్తూరు జిల్లా వ్యాప్తంగా మొత్తం 31 కేంద్రాల్లో ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలను నిర్వహించనున్నట్లు వెల్లడించారు. జిల్లాలో 7742 మంది ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థులతో పాటు, 2577 మంది ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులు సప్లిమెంటరీ పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. మొదటి సంవత్సరం విద్యార్థులు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు మధ్యాహ్నం 2 . 30 గంటల నుంచి 5 . 30 గంటల వరకు పరీక్షలు రాయనున్నట్లు వివరించారు. అయితే పరీక్షలకు హాజరయ్యే మొదటి, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు నిర్ధారిత సమయం కంటే అరగంట ముందుగానే పరీక్ష కేంద్రానికి చేరుకోవాల న్నారు. అదే క్రమంలో విద్యార్థులు ఎటువంటి ఒత్తిడిలకు లోను కాకు ండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు కాగా అన్ని శాఖల సమన్వయంతో ఆయా పరీక్ష కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేశామని డిఐఈఓ తెలిపారు.

ప్రమాణాలేవీ...?

విశాలాంధ్ర-తొట్టంబేడు : రాష్ట్ర ప్రభుత్వ విద్యార్థుల అభ్యసన సామర్థ్యం తగ్గడంపై 'విశాలాంధ్ర' ప్రత్యేక కథనం ఇదీ...!రాష్ట్రప్రభుత్వ విద్యార్థుల కంటే ప్రైవేటు పాఠశాలల విద్యార్థులే మెరుగ్గా ఉన్నారంటూ పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి ప్రవీణ్ ప్రకాశ్ తాజాగా అసహనం వ్యక్తం చేయడం జగన్ ప్రభుత్వం ఆర్భాటాలకు పోయిందనడానికి రుజువుగా నిలుస్తోంది. కొద్దినెలల కిందట ఆయన ప్రభుత్వ పాఠశాలల్లో కలియదిరి గారు. ఆ రిజిస్టరు, ఈ పుస్తకం అంటూ హల్ చల్ చేశారు. తీరా ఫలితాలు చూస్తే ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి దయనీయంగా ఉందని చివరకు బోధపడింది. వాస్తవానికి రాజకీయ ప్రచారంలో భాగంగా రంగులు, హంగులకు ప్రాధాన్యం ఇవ్వడంతో బోధన నీరసించింది. ఉపాధ్యాయులకు అసలు పనులకంటే కొసరు పనులు ఎక్కువైపోయాయి. రోజుకో సిలబస్, పూటకో ట్యాబ్ అంటూ స్థిమితం లేని విధానాలతో విద్యార్థులు అయోమయానికి గురయ్యారు. తరగతి గదుల్లో ఉండాల్సిన ఉపాధ్యాయులను జీతాలు కూడా ఇవ్వకుండా ప్రభుత్వం వేధించి చివరికి వారిని రోడ్డెక్కించింది. ప్రభుత్వ సెక్టారులో చదువు చతికిల పడటానికి అసలు కారణం వైసీపీ పాలకుల తీరేనని అంతర్గతంగా విద్యారంగంలో చర్చించుకుంటున్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక క్రమంగా గాడితప్పి అస్తవ్యస్తంగా మారిన విద్యా వ్యవస్థలో విద్యార్థికి ఉపాధ్యాయులకు పెన వేసుకుపోయిన కంటికి కనిపించని అనుబంధం పలచబడి బోధన ప్రమాదంలో పడిపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంతసేపూ ప్రచారమే పరమావధిగా ట్యాబ్లు, ఫ్లాట్ ప్యానల్స్, విద్యా కానుక, బటన్ నొక్కు డుతో ఏదో చేసేస్తున్నామంటూ చెప్పుకొచ్చిన జగన్ ప్రభుత్వం... అసలు పిల్లలు ఎందుకు ప్రభుత్వ పాఠశాలకు దూరమవుతున్నారనే విషయాన్ని పట్టించుకోలేదు. లెక్కలన్నీ బయటపెడితే డొల్లతనం జనాలకు తెలిసిపోతుందని ప్రభుత్వ బడుల్లో పిల్లల సంఖ్య తదితర వివరాలను పాఠశాల విద్యాశాఖ రహస్య సమాచారంగా మార్చుచేసింది. గతేడాది వరకూ వెబ్ సైటులో తరగతుల వారీగా విద్యార్థుల సంఖ్య అందుబా టులో ఉంచేవాళ్లు. కానీ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు తగ్గుముఖం పట్టడంతో ఆర్భాటాలన్నీ అబద్ధాలని తేలిపోతాయనే భయంతో ఆ వివరాలను తొలగించారు. పిల్లలను సెల్ ఫోన్లకు సాధ్యమైనంత దూరంగా ఉంచాలని వైద్య, విద్యానిపుణులు సూచిస్తున్నారు. వాటివల్ల పిల్లల జీవితాలపై దుష్ప్రభా వం పడుతోందని గగ్గోలు పెడుతున్నారు. పిల్లల మంకుపట్టుకు కరిగిపోయి సెల్ ఫోన్లు, ట్యాబ్లు కొనిస్తున్న తల్లిదండ్రులు తర్వాత తలపోటును తట్టుకోలేకపోతున్నారు. ఆ అవస్థకు ప్రభుత్వం అందించే ట్యాబ్లు జత కలిశాయి. దీంతో అటు ఉపాధ్యాయులకు, ఇటు తల్లిదండ్రులకు పిల్లలను కాపాడుకోవడం కత్తిమీద సాములా మారింది. ట్యాబ్లలో ఎంతసేపు విద్యార్థులు కంటెంట్ చూస్తున్నారు. ఏమి చదివి, ఏమి అవగాహన చేసు కుంటున్నారనే విషయాలను గమనించడం, ట్యాబ్లను జాగ్రత్తగా చూడడం... పాడైతే బాగుచేయించడం ఉపాధ్యాయులకు పెద్ద పనైపోయింది.ఉపాధ్యాయు లకు పనికిమించిన భారం2022లో ఇచ్చిన ట్యాబ్ లతోనే పిల్లలను గమనిస్తూ పెడదోవ పడుతుంటే వారించడం ఉపాధ్యాయులకు పనికి మించిన భారమైంది. ఆ ట్యాబ్లో ముందుగా పొందుపర్చిన కంటెంట్ మినహా ఇతరత్రా యాప్ లు పనిచేయకుండా జాగ్రత్తలు తీసుకున్నామని ప్రభుత్వం చెప్పింది. కానీ ఆ ట్యాబ్ లను యూట్యూబ్, వాట్సాప్ వంటి యాప్ లను పిల్లలు యథేచ్ఛగా వాడుకున్నారు. కొందరు పిల్లలు అదుపు తప్పారు కూడా. ఓ పాఠశాలలో ఓ విద్యార్థి అదే పాఠశాలలో చదువుతున్న విద్యార్థినికి అశ్లీల దృశ్యాలను పంపించగా తల్లిదండ్రులు పెద్ద దుమారమే రేపారు. దీంతో విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు సర్దిచెప్పడానికి ఉపాధ్యాయుల తల ప్రాణం తోకకు వచ్చింది. చాలామంది విద్యార్థులు స్కూల్లో ఎలావున్నా ఇంటికెళ్లాక వారి ఇష్టానుసా రం ట్యాబ్లను వాడడంతో ఉపాధ్యాయులు చాలా సమ స్యలను ఎదుర్కొన్నారు. అయితే 2023 లో ఇచ్చే ట్యాబ్ లలో సిలబస్ కు సంబంధించిన కంటెంట్ తో ఐదు యాప్ లు మాత్రమే ఉంటాయని 'అంతకు మించి' చూడడం సాధ్యం కాదని చెప్పారు. కానీ ఓ విద్యార్థి ఆ మాటలు అంత వాస్తవాలు కాదని తేల్చాడు. ఈ ట్యాబ్ లో స్నాప్ట్ వంటి యాప్ ఉందని, దానిద్వారా యూట్యూబ్, ఇన్స్టాగ్రామ్ వంటి వాటిలోకి సులభంగా వెళ్లొచ్చని ఉపాధ్యాయుడికి చేసి చూపించాడు. దీంతో ట్యాబ్లు, ఫ్లాట్ ప్యానల్స్ వల్ల పిల్లల అభ్యసన సామర్థ్యం మెరుగుపడడం మాటెలావున్నా అయోమయం, గందరగోళానికి గురిచేసింది. గతంలో క్లాస్ కి ఉపాధ్యాయుడు వచ్చి సుమారు 45 నిమిషాలపాటు సాగే పిరియడ్ బ్లాక్ బోర్డుపై రాస్తూ పాఠాలు బోధించేవారు. పిల్లల సందేహాలను అక్కడికక్కడే విశ్లేషణ, ఉదాహరణలతో నివృత్తి చేసేవారు. నోట్ బుక్స్, వర్క్ బుక్స్ పరిశీలించేవారు. కానీ ఈ ప్రభుత్వం వచ్చాక అంతా గజిబిజిగా మారిపోయింది. ఉపాధ్యాయులకు అసలు బోధనా సమయమే ఉండకపోగా... ఏమి బుర్రకెక్కుతుందో కూడా తెలియని పరిస్థితుల్లోకి విద్యార్థి జారుకున్నాడు. బోధనా సమయం దొరికితే ఉపాధ్యాయులు సంబరపడే దుస్థితికి ప్రభుత్వ పాఠశాలలను వైసీపీ పాలకులు తీసుకొచ్చారు. ఉదయం పాఠశాలకు వచ్చిన దగ్గర నుంచీ 30కిపైగా రిజిస్టర్లు... 25కి పైగా యాప్ లలో సమాచారం నిక్షిప్తం చేయడం, టాయిలెట్లతోసహా ఫొటోలు అప్లోడ్ చేయడంతోనే సమయం సరిపోయేది. వాటికి తోడు మీటింగులు మిగతా సమయాన్ని తినేస్తుండేవి. ఇలా ఉపాధ్యాయులు నానాతంటాలూ పడుతుంటే.. ఈ ట్యాబ్ల గోల వారిని తీవ్ర మానసిక ఒత్తిడికి గురిచేసింది. విద్యార్థికి పాఠాలు బోధించిన తర్వాత.. నోట్ పుస్తకాలు, వర్క్ పుస్తకాలు చెక్ చేసి ఆపై మళ్లీ ట్యాబ్లో వాళ్లు ఏం చేశారు... చేస్తున్నారు... చూస్తున్నారు అనే విషయాలు గమనించి, పరిశీలించడానికి సమయం దొరక్క ఉపాధ్యాయులు ఇబ్బందిపడ్డారు. అసలు విద్యార్థికి అభ్యసన సామర్థ్యం ఎంత పెరిగిందనే విషయం వదిలేసి.. ట్యాబ్ ను రోజూ చూడాలని ఒత్తిడి చేయడం మరింత ఆందోళనకు దారితీసింది. ఇక ట్యాబ్లు, ఫ్లాట్ ప్యానల్స్ కు ఏపీ ఫైబర్ నెట్ ద్వారా నెట్ సదుపాయం కల్పించారు. అయితే సరిగా నెట్ పనిచేయకపోవడంతో చాలాచోట్ల ప్రధానోపాధ్యాయులు వారి సొంత డబ్బులతో లేదా ఉపాధ్యాయులంతా తలాకొంత డబ్బులు వేసుకొని ఎయిర్ టెల్, జియో, ఐడియా వైఫై ఏర్పాటు చేసుకున్నారు. నెట్ సమస్య వస్తే ఏపీ ఫైబర్ నెట్ వాళ్లు ఆలస్యంగా స్పందిస్తున్నారని... ఆ సమయంలో విద్యార్థులకు బోధించడం ఇబ్బందిగా ఉండేది. పైగా నెట్ వేగం నెమ్మదిగా ఉండడంతో బఫరింగ్ కు ఎక్కువ సమయం పట్టేది. ఇక విద్యార్థి బడి నుంచి ఇంటికెళ్లాక ట్యాబ్లకు వారి సొంత మార్గంలో(హాట్ స్పాట్ తదితర) నెట్ ఏర్పాటు చేసుకోవాల్సి ఉంటుంది. ఇలా ట్యాబ్లు పిల్లలు అతుక్కుపోవడం కొత్త సమస్యగా మారింది.నిధులు ఇవ్వకుండా నాడు - నేడు పనులెలా...?నాడు-నేడు అంటూ రూ.వందల కోట్ల ప్రజాధనంతో పాఠశాలల మరమ్మతు పనులను చేపట్టారు. ఈ పనులు అంతం కాదిది ఆరంభం అనే చందంగా కొనసా...గుతున్నాయి. రెండో దశ 2021 ఆగస్టు 16న మొదలు పెట్టారు. కానీ చాలా పాఠశాలల్లో కిటికీలు కూడా అమర్చలేని దుస్థితిలో పనులు కొట్టుమిట్టాడుతున్నాయి. ఇలా అస్తవ్యస్త పనులు లేదా మధ్యస్తంగా నిలిచిపోయిన నిర్మాణాల వద్ద మెటీరియల్ అడ్డంగా ఉండడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాలలు మొదలైన కొద్ది రోజులకే వర్షాకాలం మొదలవుతుంది. దాంతో ప్రతి ఏడాదీ విద్యార్థులు నరకయాతన పడుతున్నారు. ఈ ఏడాది జూన్ 12 నుంచి పాఠశాలలను పునఃప్రారంభిస్తారు. కానీ ఆ రోజుకూ పనులు పూర్తయ్యే తీరు కానరావడం లేదు. ప్రహరీ, ఎలక్ట్రికల్, ఫ్లోరింగ్ ఇలా చాలా పనులు పూర్తి కాలేదు. నాడు - నేడు పనుల విషయంలో అధికారులు తీవ్రంగా మండిపడుతున్నారు. మెటీరియల్ అంతా సెంట్రల్ ఆఫీసు నుంచే సమకూర్చుకోవాల్సి ఉంటుంది. ఆయా పాఠశాలల నుంచి ఇండెంట్ పెడితే మెటీరియల్ వస్తుంది. కానీ మెటీరియల్ పంపించకుండా పనులు పూర్తి కావాలంటూ స్థానిక అధికారులపై ఉన్నతాధికారులు ఒత్తిడి తీసుకొస్తుండడం చోద్యంగా ఉందంటున్నారు. ప్రభుత్వ కర్ర పెత్తనానికి ఇదే ఉదాహరణగా చూపుతున్నారు. చాలాచోట్ల కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంతో నిర్మాణ పనులు నిలిచిపోయాయి.చివరకు సాధించిందేమిటో...?వైసీపీ పాలకులు ఆర్భాటాలకు నిధులు ఖర్చు చేశారని విద్యాశాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి ప్రవీణ్ మాటలతో స్పష్టమవు తోంది. ఆన్ లైన్ విధానంలో నిర్వహించి 'ఫ్రమ్ డెస్క్ ఆఫ్ ది ప్రిన్సిపల్ సెక్రటరీ' కార్యక్రమంలో ప్రవీణ్ ప్రకాశ్ ఇటీవల మాట్లాడుతూ.. పదో తరగతిలో ప్రైవేటు విద్యార్థులు సగటున 479 మార్కులు సాధిస్తే... ప్రభుత్వ విద్యార్థులు 358 మార్కులే సాధించారు. యావరేజ్ ఉండే ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులు సగటున 371 మార్కులు మాత్రమే సాధిస్తే ప్రైవేటులో 499 వచ్చాయి. బాగా చదువుకొనే విద్యార్థుల విషయానికొస్తే ప్రభుత్వ బడుల్లో 385 మార్కులు మాత్రమే రాగా.. ప్రైవేటులో ఏకంగా 554 మార్కులు సాధించారని ప్రవీణ్ వెల్లడించారు. అయితే జగన్ ప్రభుత్వం ఐదేళ్లలో చేసిన హంగామా విద్యార్థుల అభ్యసన సామర్థ్యాన్ని ఏ మాత్రమూ పెంచలేకపోయిందనే నిజాన్ని దాచేసి... ఇళ్లలో అకడమిక్ వాతావరణం ఉండడం లేదని కొత్త వాదనను తెరపైకి తీసుకురావడం గమనార్హం. ఈ విధంగా తల్లిదండ్రులపైకి నెపాన్ని నెట్టేసే ప్రయత్నం చేస్తున్నారు. అన్నట్టు ఇంటర్మీడియట్ విద్యార్థులకు వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచీ ఉచిత పాఠ్యపుస్తకాలను ఇవ్వడం లేదు. పాత విద్యార్థుల పుస్తకాలను జాగ్రత్త చేసి కొత్త విద్యార్థులకు అందజేయడం... వారు కళాశాలలోనే చదువుకొని ఆ పుస్తకాలను అక్కడే వదిలివెళ్లాల్సిన దౌర్భల్యాన్ని జగన్ తీసుకొచ్చారు. ఐదేళ్లలో టీచర్ పోస్టుల భర్తీని మరిచిపోవడాన్ని రహస్యంగా ఉంచారు. మెగా డీయస్సీ పేరుతో ఆశపెట్టి, చివరకు ఉపాధ్యాయ పోస్టుల భర్తీని చేయకపోవడం వల్ల నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోయారు. ఉపాధ్యాయ పోస్టుల భర్తీ చేయకపోవడం కూడా ప్రభుత్వ విద్యకు శాపంగా మారిందనడంలో ఎలాంటి సందేహం లేదు. పాలకులు ఇకనైనా ప్రభుత్వ బడుల్లో విద్యాప్రమాణాలు పెంచడానికి చర్యలు తీసుకోవాల్సి ఉంది.

పులివర్తి నానికి టీడీపీ నేతల పరామర్శ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: వైసీపీ నేతల దాడిలో గాయపడి చికిత్స అనంతరం తిరుపతిలోని తన స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్న ఎన్డీయే కూటమి చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానిని గురువారం శ్రీకాళహస్తి తెలుగుదేశం పార్టీ నేతలు పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితులు అడిగి తెలుసుకున్నారు. పులివర్తి నాని త్వరగా కోలుకోవాలని వారు కోరుకున్నారు. పులివర్తి నానిని పరామర్శించిన వారిలో శ్రీకాళహస్తి టీడీపీ సీనియర్ నేత తాటిపర్తి ఈశ్వర్ రెడ్డి, కాపుగున్నేరి సింగిల్ విండో మాజీ ఛైర్మన్ తాటిపర్తి రవీంద్రనాథరెడ్డి, తొట్టంబేడు మాజీ జడ్పీటీసీ వెంకటాచలం, శ్రీకాళహస్తి పురపాలక సంఘం మాజీ ఛైర్మన్ ముత్యాల పార్థసారథి తదితరులు ఉన్నారు.

రూ.200ల ప్రత్యేక కౌంటర్ స్టిక్కర్ తొలగింపు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: మసి పూసి మారేడు కాయ చేయడంలో శ్రీకాళహస్తీశ్వర ఆలయ అధికారులకు మించిన వారు లేరు. ఆలయానికి సమీపంలోని ఓంకార స్వామి మఠం వద్ద పీఆర్వో కార్యాలయంతో పాటు రూ.200ల ప్రత్యేక టికెట్ల కౌంటర్ ను కూడా ఏర్పాటు చేశారు. అయితే దళారుల సంక్షేమం కోసం మాత్రమే పనిచేస్తున్న కొందరు అధికారులు టికెట్ కౌంటర్ ను మూసివేసి... పీఆర్వో కార్యాలయాన్ని కొనసాగిస్తున్నారు. దీనిపై విమర్శలు రావడంతో రూ.200ల ప్రత్యేక కౌంటర్ కు సంబంధించిన స్టికర్ ను తొలగించారు. పీఆర్వో కార్యాలయం మాత్రమే ఉంది. ప్రముఖుల పేరుతో దర్శనం కోసం వస్తున్న వారిని దళారులు దర్జాగా తీసుకుని వెళ్లి దర్శనాలు చేయించి వేల రూపాయలను సొమ్ము చేసుకుంటున్నారు. టికెట్లు కొనుగోలు చేస్తే ఆలయానికి కొంతవరకైనా ఆదాయం వస్తుంది. అయితే కేవలం దళారుల కోసమే రూ.200ల ప్రత్యేక కౌంటర్ ను తొలగించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఆరోపణలను ఆలయ అధికారులు ఇప్పటికైనా వినిపించుకుంటారా లేక శంఖం పూరించి చెప్పాలో వాయిలింగేశ్వరుడికే తెలియాలి.

ఘనంగా చండీయాగం

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : ఆంధ్ర, తమిళ ఆరాధ్య దైవమైనశ్రీ చెంగాళమ్మ పరమేశ్వరి దేవస్థానము నందు పౌర్ణమి సందర్భంగా గురువారం చండియాగం అత్యంత వైభముగా వేద పండితులచే నిర్వహించుట జరిగినది. ఉభయకర్తలుగా శ్రీ కోడి గోవిందరాజులు దంపతులు, చెన్నై వారు వ్యవహరించారు. చండీయాగం అనంతరం ఉదయకర్తలు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

గిరిజన వృద్ధులకు పెన్షన్ ఇవ్వాలి: సిపిఐ

విశాలాంధ్ర - వరదయ్యపాలెం : తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాలెం మండలలో ని సిఎల్ ఎన్ పల్లి రాళ్లపాడు రాచర్ల కలతూరు గిరిజన కాలనీల వృద్ధులకు వరదయ్యపాలెం సప్తగిరి గ్రామీణ బ్యాంకు అధికారులు ప్రభుత్వం నుండి వచ్చిన వృద్ధాప్య పెన్షన్ అమ్మ ఒడి తదితర ప్రభుత్వం నుండివచ్చిన డబ్బులను గిరిజనులకు వెంటనే ఇవ్వాలని సిపిఐ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు ఈ సందర్భంగా సిపిఐ నియో జకవర్గ కార్యదర్శి ఆంభాకం చిన్ని రాజ్ మాట్లాడుతూ గతంలో వరదయ్యపాలెం లోని సప్తగిరి గ్రామీణ బ్యాంకు అలాగే చిత్తూరు సెంట్రల్ బ్యాంకు అధికారులు వెలుగు ఏపీఎం జ్యోతి సీసీలు సంఘ మిత్రాలు కుమ్మక్కై బినామీ వెలుగు సంఘాలు ఏర్పాటు చేసి ఫోర్జరీ సంతకాలు పెట్టి కోట్లాది రూపాయలు లోన్లు తీసుకుని అవినీతికి పాల్పడ్డారని ఈ విషయమై జిల్లా ఉన్నత అధికారులు పోలీసు అధికారులు సక్రమమైన పద్ధతుల్లో కేసులు దర్యాప్తు చేయ కుండా బలహీనులుగా ఉన్న కొంతమంది సీసీలను సంఘమిత్రాలు అరెస్ట్ చేసి చేతుల దులుపుకున్నారని చిన్ని రాజు అన్నారు వెలుగు సంఘాల ద్వారా కోట్లాది రూపాయలు అవినీతి జరగడానికి కేంద్ర బిందువుగా ఉన్న వెలుగు ఏపీఎం జ్యోతి నీ అరెస్ట్ లేకుండా రికవరీ చేస్తున్నామని పేరుతో అధికారులు పక్షపాత ద్వారా నీతో వ్యవహరి స్తున్నారని వెలుగు ఏపీఎం జ్యోతి సంఘమిత్రాలు సీసీలు సప్తగిరి గ్రామీణ బ్యాంకు మరియు చిత్తూరు సెంట్రల్ బ్యాంక్ మేనేజర్లు వరదయ్యపాలెం మండలంలోని ఎస్సీ ఎస్టీ మహిళలకు తీవ్ర అన్యా యం చేశారని పై మహిళల ఖాతాలో ప్రభుత్వం నుండి అందుతున్న సంక్షేమ పథకాల వృద్ధాప్య వితంతు వికలాంగుల పెన్షన్లు అమ్మ ఒడి ఆసరా రైతు భరోసా డబ్బులు ఇవ్వకుండా మీ పేర్లతో ఉన్నాయని మీ ఖాతాలను బ్యాంకు పై అధికా రులు నిలుపుదల చేసి ఉన్నారని రకరకాల సాంకేతిక కారణాలతో బ్యాంకుల చుట్టూ తిప్పించుకుంటూ తీవ్ర ఆవేదన గురి చేస్తున్నారని బ్యాంక్ అధికారులు వెంటనే వారి డబ్బులు వాళ్ళకి ఇవ్వాలని చిన్ని రాజ్ డిమాండ్ చేశారు గతంలో జిల్లా వెలుగు సంఘం ప్రాజెక్ట్ డైరెక్టర్ పోలీస్ అధికారులు బ్యాంక్ అధికారులు వెలుగు సంఘాలు మరియు బ్యాంక్ అధికారుల ద్వారా జరిగిన అవినీతి అక్రమాలపై పోలీస్ అధికారులు సమగ్ర విచారణ జరిపి నిగ్గు తేలుస్తారని అప్పటి వరకు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న వెలుగు సంఘ సభ్యులకి ఎలాంటి ఇబ్బందులు లేకుండా బ్యాంకుల్లో లావాదేవీలు జరుగుతాయని హామీ ఇచ్చారని చిన్ని రాజు గుర్తు చేశారు కాబట్టి గిరిజన వృద్ధులను ఇబ్బందులు పాలు చేయకుండా వారి పెన్షన్లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో రాచర్ల కలతూరు సి ఎల్ ఎన్ పల్లి రాళ్లపాడు గ్రామాల గిరిజనులు పాల్గొన్నారు

25న డిప్యూటీ ఎడ్యుకేషనల్ అధికారుల నియామక పరీక్షలు

విశాలాంధ్ర -చిత్తూరు: ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ విజయవాడ వారి ఆధ్వర్యంలో గెజిట్ నెంబర్ 14/2023 మేరకు డిప్యూటీ ఎడ్యుకేషనల్ అధికారుల నియామకం కొరకు కంప్యూటర్ బేస్డ్ స్క్రీనింగ్ పరీక్షలు చిత్తూరు జిల్లా నందు ఈనెల 25 వ తేదీ నిర్వహించ బడునని జిల్లా కలెక్టర్ ఎస్. షణ్మోహన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు..చిత్తూరు జిల్లా లో ఈనెల 25 న డిప్యూటీ ఎడ్యుకేషనల్ అధికారుల నియామకం కొరకు మూడు పరీక్షా కేంద్రాలలో పరీక్షలు ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించబడునని జిల్లా కేంద్రంలో సీతమ్స్ కళాశాల,పూతలపట్టు - వేము ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ,గంగవరం- మదర్ థెరిసా ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్ టెక్నాలజీ నందు ఉదయం 9 గంటల నుండి 11:30 గంటల మధ్య ఆబ్జెక్టివ్ తరహా లో పరీక్షలు నిర్వహించబడునని, అభ్యర్థులు ఉదయం 7 గంటల నుండి 8:30 గంటల లోపు మాత్రమే పరీక్షా కేంద్రంలోనికి అనుమతించడం జరుగు తుందని,ఒక్క క్షణము ఆలస్య మైనా అనుమతించడం జరగదని ఈ విషయాన్ని అభ్యర్థులు అందరూ గమనించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటన లో తెలిపారు.

తాళ్లపాకలో...

వైభవంగా శ్రీవారి కల్యాణం

- భక్తులకు శరణాగతి నేర్పిన అన్నమయ్య

: విశాఖ శారద పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్రస్వామిస్వామీజీ

విశాలాంధ్ర - తిరుపతి : శ్రీ తాళ్లపాక అన్నమాచార్యుల 616వ జయంతి ఉత్సవాలు గురువారం అన్నమయ్య జిల్లా తాళ్ళపాకలో ఘనంగా ప్రారంభమయ్యాయి. తాళ్లపాకలోని ధ్యానమందిరం వద్ద ఉదయం శ్రీవారి కల్యాణం కన్నుల పండువగా జరిగింది. విశాఖ శారద పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్రస్వామిస్వామీజీ పాల్గొన్నారు. ఉదయం 10 గంటలకు వేద పండితులు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవారి ఉత్సవర్లను కల్యాణవేదిక వద్దకు తీసుకొచ్చారు. శ్రీవారి ఆలయ ప్రధాన అర్చకుల్లో ఒకరైన శ్రీ వేణుగోపాల్ దీక్షితుల ఆధ్వర్యంలో ఉదయం 10.30 నుండి మధ్యాహ్నం 1 గంట వరకు అర్చకుల వేదమంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాల నడుమ శాస్త్రోక్తంగా స్వామివారి కల్యాణాన్ని నిర్వహించారు. పుణ్యాహవచనం, పవిత్రహోమం, కంకణధారణ, మాంగళ్యధారణ, మంగళాశాసనం ఘట్టాలతో శ్రీవారి కల్యాణం జరిగింది. చివరిగా నక్షత్రహారతి, మంగళహారతి కార్యక్రమంతో కల్యాణం ముగిసింది. భక్తులకు టీటీడీ మంచినీరు, మజ్జిగ, ప్రసాదాలు అందించింది. శ్రీవారి కల్యాణం అనంతరం పెద్దసంఖ్యలో భక్తులు అన్నప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్రస్వామిస్వామీజీ అనుగ్రహభాషణం చేస్తూ, భగవంతుని తత్వాన్ని తెలుసుకునేందుకు శరణాగతి తప్ప మరో మార్గం లేదని భక్తులకు అన్నమయ్య తెలియజేశారన్నారు. 600 సంవత్సరాలకు పూర్వమే శ్రీవారి తత్వాన్ని, భక్తి, ప్రపత్తి, శరణాగతిని సామాన్యులకు అర్థమయ్యేలా చెప్పారన్నారు. భగవంతునిపై పూర్తి విశ్వాసంతో నామసంకీర్తనం చేస్తే ముక్తి కలుగుతుందని అన్నమయ్య కీర్తనల ద్వారా అవగతమవుతుందని వివరించారు. అంతకుముందు అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు ఉదయం 9 నుండి 10 గంటల వరకు సప్తగిరి సంకీర్తనా గోష్ఠిగానం నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు తిరుపతికి చెందిన శ్రీ ఉదయభాస్కర్, శ్రీమతి హేమమాలిని సంగీత సభ, రాత్రి 7 గంటలకు తిరుపతికి చెందిన శ్రీ శ్రీనివాస్ బృందం హరికథ గానం చేయనున్నారు. రాజంపేట-కడప హైవేలో ఉన్న 108 అడుగుల అన్నమయ్య విగ్రహం వద్ద శనివారం సాయంత్రం 6.30 గంటలకు శ్రీవారి ఊంజల్‌సేవ వైభవంగా జరుగనుంది. ఈ సందర్భంగా అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులు శ్రీ నారాయణస్వామి, శ్రీమతి నాగలక్ష్మి బృందం అన్నమయ్య కీర్తనలను ఆలపించనున్నారు. రాత్రి 7.30 గంటలకు తిరుపతికి చెందిన శ్రీమతి లక్ష్మీకుమారి బృందం హరికథ కార్యక్రమాలు జరుగనున్నాయి. ఈ కార్యక్రమంలో టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్ట్ సంచాలకులు డా. విభీషణ శర్మ, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా మైనారిటీ సెల్ అధ్యక్షులు షఫీ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తి పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షులు సోదరులు షఫీ జన్మదిన వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. శ్రీకాళహస్తి పట్టణ మైనారిటీ సెల్ అధ్యక్షులు సోదరులు షఫీ జన్మదినం సందర్భంగా పార్టీ నాయకులు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి రెడ్డి వారి గురువారెడ్డితోపాటు వన్నెరెడ్డి సాధికార కమిటీ రాష్ట్ర సభ్యులు మిన్నల్ రవి, పార్టీ నాయకులు పేట బాలాజీ రెడ్డి, జిల్లా బీసీ కార్య నిర్వాహక కార్యదర్శి ఎమ్మెస్ రెడ్డి, జిల్లా మైనారిటీ నాయకులు ఖలీల్, యువరాజు రెడ్డి, వెంకి, పట్టణ భాష నాయకులు పళని, శేఖర్, మణి ఇతరులు పెద్ద ఎత్తున హాజరై శుభాకాంక్షలు తెలిపి అభినందనలు తెలిపారు.

నగిరి కంచి గరుడ సేవలో

స్కౌట్స్ అండ్ గైడ్ సేవలు

విశాలాంధ్ర పుత్తూరు టౌన్ : నగిరి గురువారం 2024 నగిరి లో కరి మాణిక్య స్వామి టెంపుల్ నందు పౌర్ణమి సందర్భంగా కంచి గరుడ సేవ విశిష్ట సేవలు అందుకుంటూ నగిరి పురవీధులలో అత్యధిక భక్తుల మధ్య తిరుగుతూ అటువంటి భక్తులకు సేవలందిస్తూ పుత్తూరు నుండి 20 మంది పిచ్చటూరు భారతి విద్యా మందిర్ నుండి 30 మంది స్కౌట్స్ అండ్ గైడ్స్ మరియు రోవర్ అండ్ రేంజర్స్ విద్యార్థులు టెంపుల్ ఆహ్వానం మేరకు జిల్లా ఆర్గనైజింగ్ కమిషనర్ ఏ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నిర్వహించారు .ఈ కార్యక్రమంలో స్కౌట్ మాస్టర్ జి దాము, నగరి రోవర్ స్కౌట్ లీడర్ రమేష్ భక్తులకు విశిష్ట సేవలను అందించారు నగిరి పురవీధులలో భక్తులకు ఎటువంటి అవాంఛనీయ కార్యక్రమం జరగకుండా దేవుడికి ఇచ్చే కర్పూర ఆర్తులను వారి యొక్క లైను సరిచేస్తూ ఎటువంటి తోపులాట లేకుండా జాగ్రత్తలు తీసుకుంటూ భక్తులకు సేవలందించిన స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు ఓం శక్తి అధినేత జ్యోతి నాయుడు గారు విద్యార్థులను వారి సేవలు ప్రశంసనీయమని అభినందిస్తూ ప్రత్యేకంగా టెంపుల్ సూపరిడెంట్ వెంకటరమణ చేతుల మీదుగా విద్యార్థులకు పాల ప్రసాదాలతో అభినందించారు ఈ కార్యక్రమంలో భారతి విద్యా మందిర్ పిచ్చాటూరు గైడ్ కెప్టెన్ సుజాత రేంజర్ లీడర్ భువనేశ్వరి గైడ్స్ లీడర్ యువ శ్రీ రోవర్ లీడర్ జై కుమార్ పుత్తూర్ జడ్పీ హైస్కూల్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

గార్డెన్ అండ్ సెర్చ్ ముమ్మరంగా ద్విచక్ర వాహనాల తనిఖీలు

విశాలాంధ్ర – పుత్తూరు టౌన్ : పుత్తూరు గేట్ పుత్తూరుపరిధిలోకామరాజ్ నగర్ గురువారం ఉదయం తిరుపతి జిల్లా ఎస్పీ ఆదేశి వరకు గార్డెన్ అండ్ సెర్చ్ ద్విచక్ర వాహనాలపై ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు అందులో ద్విచక్ర వాహనాలు రికార్డ్ లేని వాహనాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పుత్తూరు సీఐ ఓబులేష్ విలేకర్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశం మేరకు పుత్తూరు పట్టణం పరిధిలో అనుమానస్పదం లో ఉన్న వాహనాలను తనిఖీలు చేసి రికార్డులు పరిశీలించడం జరిగింది రికార్డు లేని వాహనాలను స్వాధీనంలోకి తీసుకున్నారు ఈ ఎన్నికల సందర్భంగా జూన్ నెల అసెంబ్లీ కౌంటింగ్ ఉండడం వలన అనుమానస్పదంలో ఉన్న వ్యక్తులు కానీ వాహనాలు కానీ తక్షణమే అదుపులో తీసుకొని అన్ని విధాలుగా పూర్తిస్థాయిలో పరిశీలించి రికార్డ్స్ లోని వారిపై కేసు నమోదు దర్యాప్తు చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో పుత్తూరు ఎస్సైలు వెంకట మోహన్ నారాయణ వనం ఎస్సై లక్ష్మీనారాయణ వడమాల పేట ఎస్సై ధర్మయ్య రెడ్డి కె.వి.బి పురం ఎస్ఐ సిబ్బందిలో సుమారు 20 మందికి పైగా తదితరులు పాల్గొన్నారు

రాష్ట్రంలో వైసిపి ప్రభంజనం

- ముఖ్యమంత్రిగా మరలా జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం
- ఇక్కడ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి...
- ఎంపీ మద్దెల గురుమూర్తి గెలుపు తథ్యం
- తిరుపతి జిల్లా వైఎస్సీపీ సేవాదళ్ అధ్యక్షులు ఢిల్లీ బాబు రెడ్డి

విశాలాంధ్ర – శ్రీకాళహస్తి : మళ్లీ రాష్ట్రంలో వైసిపి ప్రభంజనం జెండా ఎగర వేస్తుందని, మరలా ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేస్తారని శ్రీకాళహస్తి నియోజకవర్గం తిరుపతి జిల్లా వైసిపి సేవాదళ్ అధ్యక్షులు ఢిల్లీబాబు రెడ్డి జోస్యం చెప్పారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మళ్లీ రాష్ట్రంలో వైసిపి ప్రభంజనం తప్పదని, మరలా ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని ప్రజలు ఆశీర్వదిస్తారని, అదేవిధంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బియ్యపు మధుసూదన్ రెడ్డి నీ, తిరుపతి ఎంపీ అభ్యర్థి మద్దెల గురుమూర్తిని శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలు అఖండ మెజార్టీతో గెలుపు తథ్యమని ఆయన అన్నారు. రాష్ట్రంలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో 125 నుంచి 145 సీట్లు వైసిపి గెలుస్తుందని, జగనన్న చేపట్టిన సంక్షేమ పథకాలే ప్రజలు గుర్తించి రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల భాగంగా 13వ తేదీ జరిగిన కురుక్షేత్ర ఎన్నికల్లో మేము చేసిన అభివృద్ధి ప్రజల మా వైపు ఉంటారని, ప్రతిపక్ష పార్టీలకు ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు. జూన్ 4 ఓట్లు లెక్కింపు తరుణంలో ప్రజా తీర్పు మాకు పట్టం కడుతుందని మరలా రాష్ట్రంలో వైసిపి ప్రభంజనం ఎగరవేస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

అంగరంగ వైభముగా గరుడసేవ



విశాలాంధ్ర – పుత్తూరు టౌన్ : నగిరి గురువారం ఉదయం 6:30 కు ఆలయం నుండి ప్రారంభమైన గరుడ వాహనం కోలాటాలు, భజన బృందాలు, వేద పారాయణ పండితుల స్వామి వారి వెంట రాగ మంగళ వాయిద్యములు. కళాకారుల నృత్య ప్రదర్శన తో మాడవీధులందు స్వామివారు ఉత్సవ మూర్తి గరుడ వాహనంపై మాడవీధులందువిహరించారు .మాడ వీధిలోని భక్తులు వారి వారికి తోచిన విధంగా మజ్జిగ, బాదంపాలు. కాఫీ. చల్లని పానీయాలు. బిస్కెట్లు. పండ్లు. మొదలైన వాహనం ముందు వచ్చు కళాకారులకు, అధికారులకు, టీటీడీ సిబ్బందికి అందజేశారు, 100 మందికి పైగా విద్యార్థి విద్యార్థులు ఎన్ ఎస్ ఎస్. ఎన్ సి సి, స్వామివారి సేవలో పాల్గొని భక్తులకు ఆటంకము లేకుండా క్యూ పద్ధతి పాటింపజేసి ఎటు వంటి ఇబ్బంది లేకుండా దర్శన భాగ్యం కలిగించారు అత్యంత వైభవంగా జరిగిన ఈ గరుడసేవోత్సవంలో పరిసర గ్రామ భక్తులు అనేకులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక ఆలయాల డిప్యూటీ ఈవో నాగరత్నం ఆధ్వర్యంలో ,ఏఈఓ పార్థసారథి, సూపరిటెంట్ సోమశేఖర్, ఆలయ అధికారులు వెంకటరమణ, గుణశేఖర్, జానకి రామ్, ఎన్ .ఎస్ .ఎస్ .సూపర్వైజర్ వెంకటేశ్వర్లు. ప్రధాన అర్చకులు నరసింహ ప్రసాదు, ధన్వంతరి ఆచార్యులు, బాలాజీ ఆచార్యులు, నగిరి పోలీసు శాఖ బందో బస్తు , నగిరి మున్సిపల్ శాఖ వారి ప్రత్యేక పర్యవేక్షణ, టీటీడీ ఆలయ సెక్యూరిటీ సిబ్బంది. స్థానిక ఆలయ సలహా సభ్యులు పాల్గొన్నారు

ఘనంగా ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర – గూడూరు : గూడూరు సనత్ నగర్లో గురువారం ఎమ్మెల్సీ, వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ జన్మదిన వేడుకలను ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు వైభవంగా నిర్వహించారు. రెండు భారీ కేక్స్ కట్ చేసి కార్యకర్తలకు పంచిపెట్టారు. వైసీపీ పట్టణాధ్యక్షులు బొమిడి శ్రీనివాసులు మాట్లాడుతూ విజయం వైసీపీదేనన్నారు. జగన్ రెండవసారి సీఎం కావడం, మురళీధర్ ఎమ్మెల్యే కావడం ఖాయమ న్నారు.ఈకార్యక్రమంలో వైసీపీ నాయకులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ఆర్ సి పురంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన ఎస్పీ

విశాలాంధ్ర – రామచంద్రాపురం : మండలంలోని సి రామాపురం, రామచంద్రాపురం మండల కేంద్రం, కమ్మ కండ్రిగ పంచాయతీల్లో తిరుపతి ఎస్పీ రాష్ట్ర పోలీసు బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 4వ తేదీ ఎన్నికల కౌంటింగ్ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా 144 సెక్షన్ అమ్మల్లో ఉందన్నారు. కౌంటింగ్ సందర్భంగా రాజకీయ నాయకులు ఎక్కడ ఊరేగింపులు, బాణ సంచా కాల్చడం ఆర్భాటాలు చేయకూడదని హెచ్చరించారు. గ్రామాలలో ప్రశాంతత వాతావరణం ఉండాలన్నారు. ఎన్నికల కోడ్ నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

గుండెపోటుతో 'మెగా' కార్మికుడు మృతి

న్యాయం చేయాలని కార్మికుల ఆందోళన - ఆలస్యంగా వెలుగులోకి

రూ.లక్ష ఇచ్చి చేతులు దులుపుకున్న సంస్థ

విశాలాంధ్ర - తొట్టంబేడు: గుండెపోటుతో ఒడిశా రాష్ట్రానికి చెందిన మెగా కార్మికుడు మృతి చెందిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. మృతుడికి న్యాయం చేయాలంటూ అదే రాష్ట్రానికి చెందిన కార్మికులు శ్రీకాళహస్తి పట్టణ శివారు ప్రాంతంలో ఉన్న మెగా బేస్ క్యాంపు వద్ద గురువారం ఆందోళనకు దిగారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఒడిశా రాష్ట్రానికి చెందిన సుభాష్ చంద్ర మహాపత్రి(54) గత కొన్నేళ్లుగా హైడ్రా క్రేన్ ఆపరేటర్ గా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో ఆయన నాయుడుపేట-మదనపల్లి జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా శ్రీకాళహస్తి ప్రాంతంలో గత కొన్ని నెలలుగా అవిరామంగా పనిచేస్తున్నాడు. ఈ నేపథ్యంలో బుధవారం సాయంత్రం విధుల్లో ఉండగా ఛాతిలో తీవ్ర నొప్పి రావడంతో అక్కడికక్కడే కూలిపోయి తుది శ్వాస విడిచాడు. అయితే విధుల్లో ఉండగానే కార్మికుడు సుభాష్ చంద్ర మహాపత్రి గుండెపోటుతో మరణించాడన్న వార్త బయటకు పొక్కకుండా మెగా యాజమాన్యం చర్యలు తీసుకున్నట్లు సమాచారం. కాగా తోటి కార్మికుడు గుండెపోటుతో మృతి చెందడం తీవ్రంగా కలిచివేయడంతో ఒడిశా కార్మికులు పెద్ద ఎత్తున మెగా బేస్ క్యాంపు చేరుకుని ఆందోళనకు దిగారు. నిరుపేద అయిన సుభాష్ చంద్ర కుటుంబానికి పరిహారం అందజేయాలని డిమాండు చేశారు. దీంతో గుండె పోటుతో మెగా కార్మికుడు మృతి చెందిన సంఘటన ఎట్టకేలకు బయటకు పొక్కింది.రూ.లక్ష ఇచ్చి చేతులు దులుపుకున్న 'మెగా'మెగా సంస్థలో పనిచేసే రెగ్యులర్, ఒప్పంద కార్మికులకు ఆ సంస్థ ఆరోగ్య, జీవిత, ప్రమాద బీమా కల్పించాల్సి ఉంటుంది. అంతేకాకుండా పనిచేసే సమయంలో కార్మికులు ప్రమాదాలబారిన పడకుండా, దుమ్ము, దూళి వల్ల దీర్ఘకాలిక శ్వాసకోశ సంబంధిత రోగాల బారిన పడకుండా తగిన రక్షణ ఏర్పాట్లు చేయాల్సి ఉంటుంది. అయితే మెగా సంస్థ కార్మికుల ఆరోగ్య, జీవిత ప్రమాద రక్షణ పై తగిన చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. కార్మికుల చేత అదనపు పని గంటలు చేయించుకుంటూ పీఎఫ్ వసతి కల్పించడం లేదని కార్మికులు చెబుతున్నారు. కార్మికులకు వ్యక్తిగత బీమా కాకుండా... గ్రూపు బీమా చేస్తూ ఆ మొత్తాన్ని కార్మికులకు తెలియకుండా దాస్తున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ఏదైనా కార్పొరేట్ సంస్థలో పనిచేస్తూ విధుల్లో ఉండగానే కార్మికుడు చనిపోతే తక్షణ పరిహారంగా ఆ సంస్థ ఆ కార్మికుడు కుటుంబానికి కనీసం రూ.25 లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. అంతేకాకుండా అతను వలస కార్మికుడు అయితే మృతదేహాన్ని స్వస్థలానికి చేర్చడంతోపాటు అంత్యక్రియలకు సైతం నగదు సాయం ఆ సంస్థ చేయాల్సి ఉంటుంది. అయితే మెగా కార్మికుడి సంఘటనలో ఆ సంస్థ కార్మికుడి కుటుంబానికి కేవలం రూ.లక్ష మాత్రమే పరిహారంగా ఇచ్చి చేతులు దులుపుకున్నట్లు సమాచారం.రూ.25లక్షలు పరిహారం ఇవ్వాలి: -పెనగడం గురవయ్య, సీఐటీయూ జిల్లా కార్యదర్శి. కేంద్రంలో మోడీ సర్కారు కొలువు దీరిన నాటి నుంచి కార్మిక చట్టాలు నిర్వీర్యమైపోగా, కార్పొరేట్ శక్తులు బలపడిపోయాయి. తద్వారా కార్మికులకు సరైన న్యాయం జరగడం లేదు. విధుల్లో ఉండగానే మెగా సంస్థలో పనిచేస్తున్న ఎంతోమంది కార్మికులు ప్రమాదవశాత్తు మరణించారు. ఆ విషయాలను ఆ సంస్థ బయటకు పక్కనేయకుండా దాచిపెడుతోంది. కార్మికుల చేత గొడ్డు చాకిరీ చేయించుకుంటూ కనీస వేతనం కూడా ఇవ్వడం లేదు. గుండెపోటుతో మరణించిన ఒడిశా కార్మికుడు సుభాష్ చంద్ర కుటుంబానికి మెగా సంస్థ తక్షణ పరిహారంగా రూ.25 లక్షలివ్వాలి.

రాయితీ పై వేరుశనగ విత్తనాల పంపిణీ

విశాలాంధ్ర - పలమనేరు : ఈ సంవత్సరం ఖరీఫ్ 2024 నందు వ్యవసాయ శాఖ తరపున 40% రాయితీపై వేరుశనగ విత్తన కాయలు ఈరోజు నుండి పలమనేరు మండలంలోని 12 రైతు భరోసా కేంద్రాలలో పంపిణీ చేయబడుతుందని ఏవో సంధ్య తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని వేరుశనగ విత్తన పంపిణీని చేపట్టారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...పలమనేరు మండలానికి మొత్తం 1035 క్వింటాళ్ల విత్తనాలు రాయితీపై రైతు భరోసా కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయన్నారు. బయోమెట్రిక్ విధానం ద్వారా రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమాన్ని తహసీల్దర్వైరంగనాయకులుఎంపీడీవోవిద్యాసాగర్పర్యవేక్షించారు.

సూళ్లూరుపేటలో కార్డెన్ సేర్చ్

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణ, అసాంఘిక కార్యకలాపాలను కట్టడి చేయడమే కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ యొక్క ముఖ్య ఉద్దేశం. ఎన్నికల కౌంటింగ్ సమీ జిల్లా ఎస్పీ శ్రీ వి. హర్షవర్ధన్ రాజు ఐపీఎస్., ఆదేశాల మేరకు గురువారం నాడు జిల్లావ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.సూళ్లూరుపేట పోలీస్ స్టేషన్ పరిధిలో సూళ్లూరుపేట సర్కిల్ సీఐ మధు బాబు ఆధ్వర్యంలో సులూరుపేట టౌన్ లోని వట్రపాలెం ప్రాంతంలో గురువారం నాడు తెల్లవారుజామున నాయుడుపేట సబ్ డివిజన్ పోలీసులు కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించి, అనుమానితులను విచారించి సరైన పత్రాలు లేని 16 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని సూళ్లూరుపేట పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందని సూళ్లూరుపేట ఎస్సై రహీం రెడ్డి తెలిపారు. స్థానికులతో సమావేశమై ఎన్నికల ఓట్ల లెక్కింపు సందర్భంగా సెక్షన్ 144 అమలులో ఉంటుందని, దానిని అతిక్రమించి కేసుల్లో పాల్గొంటే వచ్చే నష్టాలను గురించి పోలీసు అధికారులు వివరించారు.ఈ కార్డెన్ అండ్ సెర్చ్ కార్యక్రమంలో సీఐలు, డివిజన్ల ఎస్సైలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కౌంటింగ్‌లో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా అధికారులు చూడాలి

- ఆరణి శ్రీనివాసులు

విశాలాంధ్ర- తిరుపతి : జూన్ 4వ తేది జరిగే కౌంటింగ్ లో ఎటువంటి సాంకేతిక సమస్యలు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు కోరారు. కౌంటింగ్ సందర్భంగా తిరుపతిలో శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. గురువారం ఉదయం ఆరణి శ్రీనివాసులు స్ట్రాంగ్ రూంను పరిశీలించారు. స్ట్రాంగ్ రూం పరిశీలించిన తరువాత మీడియాతో ఆరణి శ్రీనివాసులు మాట్లాడుతూ స్ట్రాంగ్ రూం వద్ద ఐదెంచెల భద్రత కట్టుదిట్టంగా కొనసాగుతోందని అన్నారు. తిరుపతి నియోజకవర్గంలో పోలింగ్ రోజు ఈవిఎంలు మొరాయించడంతో ఓటర్లు గంటల కొద్ది వేచి చూడాల్సి వచ్చిందని ఆయన చెప్పారు. కౌంటింగ్ రోజు ఈవిఎం ల్లో సాంకేతిక సమస్యలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు ఎన్నికల సంఘం తీసుకోవాలని ఆయన కోరారు. పోలింగ్ ఏజెంట్స్ ను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు బెదిరిస్తున్నారని ఆయన ఆరోపించారు. జిల్లా యంత్రాంగం నిష్పక్షపాతంగా వ్యవహరించి కౌంటింగ్ ను ప్రశాంతంగా ముగిసేలా చూడలని ఆయన అన్నారు. ఫేక్ న్యూస్ ప్రచారం చేస్తున్న వారిపై సైబర్ క్రైం అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనరల్ ఏజెంట్ మహేష్ యాదవ్ పాల్గొన్నారు.

పెట్రోలు లూజు అమ్మకాలు చేయరాదు... పటాసులు విక్రయించరాదు

విశాలాంధ్ర - వి.కోట : రాష్టం లో ఈ నెల 13 న సార్వత్రిక ఎన్నికలు జరిగి జూన్ 4న కౌంటింగ్ జరగాల్సి ఉండగా రాష్ట్ర వ్యాప్తంగా కోడ్ ఉన్న నేపథ్యంలో ఉన్నత ఆదేశాల మేరకు మండలంలోని అన్ని పెట్రోలు బంకులలో వాహనాల కు తప్ప లూజుగా పెట్రోలు, డీజిల్ అమ్మకాలు నిషేధిస్తున్నట్లు మండల తహసీల్దార్ ఎ. సురేష్ కుమార్, సి. ఐ. ఎస్. లింగప్ప లు తెలిపారు. ఈ మేరకు గురువారం సాయంత్రం స్థానిక తహశీల్దారు కార్యాలయం లో మండలంలోని పెట్రోలు బంకు యజమానులతో పాటు క్రాకర్స్ లైసెన్సు ల యజమానులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి పెట్రోలు బంకులోను పెట్రోలు, డీజిల్ లూజు అమ్మకాలు చేయబోమని ఫ్లెక్సీ లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పెట్రోలు పంపులు వద్ద సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో నూ ఎవ్వరికీ నీళ్ల బాటిళ్లలో, క్యాన్లలో పెట్రోలు లూజుగా అమ్మకాలు చేసినట్లు తెలిస్తే ఉపేక్షించే ప్రసక్తే లేదని అన్నారు. అలాగే కోడ్ ఉన్న ప్రస్తుత పరిస్థితుల్లో పటాసుల విక్రయాలు సైతం నిషేధిస్తున్నట్లు తెలుపుతూ.. .తదుపరి ఆదేశాలు అందేవరకు ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘిస్తే చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. కార్యక్రమంలో ఆర్. ఐ. మోహన్ రెడ్డి, మండలంలోని పెట్రోలు పంపులు యజమానులు, పటాసుల లైసెన్సు దారులు పాల్గొన్నారు.

పులివర్తి నానిని పరామర్శించిన బిరుదాల భాస్కర్ రెడ్డి

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి మహిళా యూనివర్సిటీలోని మే14వ తేదిన చంద్రగిరి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని పై వైసీపీ మూకలు హత్యయత్నానికి పాల్పడిన విషయం తెలిసిందే..అయితే ఆయన తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు.ఈ క్రమంలో గాయపడిన పులివర్తి నాని చికిత్స అనంతరం స్వగృహంలో విశ్రాంతి తీసుకుంటున్నారు.గురువారం తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట టీడీపీ గ్రామ కమిటీ అధ్యక్షుడు బిరుదాల భాస్కర్ రెడ్డి రఘునాథ్ రిసార్ట్స్ లోని పులివర్తి నానిని కలిసి పరామర్శించారు.ఆయన యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.బిరుదాల వేణుగోపాల్ రెడ్డి,ఓ.కేశవులు శెట్టి,మాజీ ఎంపీటీసీ ఎస్.సరస్వతి,బి.తులసీరామి రెడ్డి,వి.భరత్ కుమార్ రెడ్డి,ఎస్.బాలు లు నానిని కలసి పరామర్శించిన వారిలో ఉన్నారు.

పొగాకు తరహాలో మామిడి పంటకు కూడా

ప్రత్యేక మ్యాంగోబోర్డును ఏర్పాటుచేయాలి

విశాలాంధ్ర - పలమనేరు : పొగాకు తరహాలో మామిడిపండు కూడా ప్రత్యేకంగా మ్యాంగోబోర్డును ఏర్పాటు చేయాలని పలువురు రైతులు కోరారు. రైతులు పండించిన పంటలకు ప్రకృతి వైపరీత్యాల వలన సంభవించే విపత్తుల కారణంగా పంటలు నష్టపోతే ప్రభుత్వం ఉచిత పంటలబీమాను కల్పించింది కానీ ఇందులో మామిడి మరియు ఇతర కొన్ని పంటలను ఉచిత పంటలబీమాలోనికి చేర్చకపోవడం చాలా బాధాకరంగా ఉంది .గత కొన్ని సంవత్సరాలుగా మే నెలలో వచ్చే అకాల భారీ వర్షాలు ఈదుగాలులకు కోతదశకు వచ్చే సమయంలో చెట్లలోని కాయలన్నీ పూర్తిగా నేలరాలి మామిడి రైతులు పూర్తిగా నష్టపోయి పంటపెట్టుబడులకు లక్షలాది రూపాయలు అప్పులుచేసి పెట్టిన పెట్టుబడులు కూడా రాకుండా అప్పులపాలవుతున్నారు .కాస్తో కూస్తో ఉన్న కాయలను మార్కెట్ కు తరలిస్తే ప్రతియేటా సీజన్లో వ్యాపారస్తులు మరియు జూస్ ఫ్యాక్టరీల వారంతా సిండికేట్ గా మారి సీజన్లో నాలుగు రాళ్ళు వెనకేసుకోవడానికి ప్రయత్నిస్తూ మామిడి రైతులకు సరైన గిట్టుబాటు ధరలు లేకపోవడంతో రైతులు పూర్తిగా నష్టపోతున్నారు ఈనేపధ్యంలో ప్రభుత్వం ఇకనైనా మామిడి రైతులనుద్దేశించి మామిడి పళ్ళకు తగిన గిట్టుబాటు ధరలు కల్పించి తోటలకు కూడా ఇన్ పుట్ సబ్సిడీని అందచేయాలని అదేవిధంగా మామిడి తోటలను కూడా ఉచిత పంటలబీమాలోనికి చేర్చాలని మామిడి రైతులు కోరుతున్నారు. అలాగే పొగాకు తరహాలో మామిడి పంటకు కూడా ప్రత్యేక మ్యాంగోబోర్డును ఏర్పాటు చేయాలని మామిడి రైతులందరూ కోరుతున్నారు.

వేరు సెనగ విత్తన కాయలు పంపిణీ

విశాలాంధ్ర - బైరెడ్డిపల్లి : సబ్సిడీ వేరుశనగ విత్తనాలు పంపిణీ కార్యక్రమాన్ని మండల వ్యవసాయ అధికారి గీత గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మండలంలో 990 క్వింటాళ్ళు వేరు శెనగ విత్తనాలకు గాను 1674 మంది రైతులు తమ పేర్లు నమోదు చేసుకున్నారని,గురువారం 1320 మంది రైతులకు 674 క్వింటాళ్ళు వేరుశనగ విత్తనాలు పంపిణీ చేసినట్లు తెలిపారు అర్హత ఉన్న రైతులు వేరుశనగ విత్తనాల కోసం తమ పేర్లను ఆర్ బి కే కేంద్రాలలో రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు

వైభవంగా పట్న పల్లెలో రథోత్సవం

విశాలాంధ్ర- బైరెడ్డిపల్లి : మండలంలోని పట్నపల్లి వెలిసిన కల్యాణ వెంకటరమణ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రథోత్సవ కార్యక్రమం వైభవంగాజరిగింది. రథా నికి అలంకరణ చేసి స్వామి అమ్మవార్లను ప్రత్యేకంగా అలంకరించి మాడ వీధులలో ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త నారాయణ మొదలి ఆలయ అర్చకులు మురళి కృష్ణ, ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక ప్రతిభావంతులకు ప్రత్యేక విద్య

విశాలాంధ్ర - చంద్రగిరి: ప్రత్యేక అవసరాలున్న బడిఈడు పిల్లలకు ప్రభుత్వం భవిత కేంద్రాల ద్వారా ప్రత్యేక విద్యను అందిస్తున్నదని జిల్లా ఐఈ (ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్) కోఆర్డినేటర్ చంద్రశేఖర రెడ్డి తెలిపారు. మండలం లోని తొండవాత, పాత పేట, కొత్త పేట, బ్రాహ్మణ వీధిలో ప్రత్యేక అవసరాలున్న పిల్లల ఇళ్లకు వెళ్ళి ఐఈ ఆంటీలు చేస్తున్న సర్వేను ఆయన తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఈ సర్వే ద్వారం ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించి వారిని భవిత కేంద్రంలో చేరుస్తామన్నారు. అంతేకాక వీరికి ఉచితముగా ఉపకరణాలు, వివిధ అలవెన్సులు సశిక సమగ్ర శిక్ష ద్వారా అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఐఈఆర్టీ లు ఎన్. వెంకట రాజేశ్వరి, ఎస్. శ్యామలాదేవి పాల్గొన్నారు.

వెంగమాంబ రచనలు మహిళా సాధికారతకు మార్గదర్శకం

-సోషల్ మీడియా ద్వారా హైందవ సనాతన ధర్మాన్ని పెద్దఎత్తున ముందుకు తీసుకెళ్లండి

- విశాఖ శారదా పీఠాధిపతి



విశాలాంధ్ర- తిరుపతి : మాతృశ్రీ తారిగొండ వెంగమాంబ ఆనాటి సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా పోరాడుతూ, మహిళ సాధికా రతను తీసుకువచ్చి, తిరుమలలో అన్నప్రసాద వితరణకు మార్గద ర్శకత్వం వహించినట్లు విశాఖ శారద పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్రస్వామిస్వజీ ఉద్ఘాటచారు. గురువారం సాయంత్రం టీటీడీ తరిగొండ వెంగమాంబ ప్రాజెక్టు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వెంగమాంబ 294వ జయంతి ఉత్సవాల సందర్భంగా శ్వేతాలో టీటీడీ సీనియర్ అధికారులను ఉద్దేశించి స్వామీజీ ప్రసంగి ంచారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ, హిందూ సనాతన ధర్మం యొక్క సారాంశాన్ని ట్విట్టర్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి వివిధ సోషల్ మీడియాల ద్వారా ప్రతి ఒక్కరూ విస్తృతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. "భారతదేశంలోని పురాతన దేవాలయాలు విజ్ఞానం, నీతి, సామాజిక సేవ మరియు ఆదాయ కేంద్రాలని తెలిపారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న ఈ ప్రపంచంలో హిందూ ధర్మాన్ని విస్తృతంగా ప్రచారం చేసే బాధ్యతను ప్రతి వ్యక్తి స్వీకరించాలని, భావి తరాలకు మన వేద ధర్మాన్ని అందించాలని పిలుపునిచ్చారు". టీటీడీ శ్రీ వేంకటేశ్వర భక్తి ఛానల్ మరియు ధార్మిక పుస్తకాలను ప్రచురించడం ద్వారా మాత్రమే కాకు ండా, సోషల్ మీడియా ద్వారా కూడా హిందూ ధర్మ ప్రచారాన్ని విస్తృతంగా చేయాలని ఆయన పిలుపునిచ్చారు. నేడు ప్రతి ఒక్కరికి ట్విట్టర్, వాట్సాప్, ఫేస్‌బుక్ ఖాతాలు ఉన్నాయి. కనుక మన సనాతన ధార్మిక అంశాలను సాంఘిక మాధ్యమాల ద్వారా మరింత విస్తారంగా ముందుకు తీసుకెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్ర మంలో జేఈవో గౌతమి, శ్వేత మరియు వెంగమాంబ ప్రాజెక్ట్ డైరెక్టర్ భూమన్ సుబ్రహ్మణ్యం రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

చౌడేపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులుగా మని సింగ్ శ్రీనివాసులు

విశాలాంధ్ర - చౌడేపల్లి : చౌడేపల్లి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులుగా మిఠాయి సుబ్రహ్మణ్యం సింగ్ టి శ్రీనివాసులు ఎంపికయ్యారు తొలుత మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పదవికి ఇద్దరు వ్యక్తులు పోటీ పడగా ఎన్నికలు అనివార్యం అయ్యాయి మిఠాయి సుబ్రహ్మణ్యం సింగ్ (ఆంధ్రప్రభ) ఉత్తరాది హరిప్రసాద్ (నేటి దినపత్రిక సూర్య)ల మధ్య పోటీ నెలకొనగా ఎన్నికలు జరిగాయి మొత్తం 11 మందిలో పదిమంది మిఠాయి సుబ్రమణ్యం సింగ్ అభ్యర్థిత్వాన్ని బలపరిచారు ప్రధాన కార్యదర్శిగా టి శ్రీనివాసులు (విశాలాంధ్ర) ఉపాధ్యక్షుడిగా కూరపర్తి శ్రీనివాసులు (అంతరాత్మ) గౌరవ అధ్యక్షుడిగా ఐఎం రామ్ కుమార్ (ప్రజాసాక్షి) కోశాధికారిగా ఆర్ లక్ష్మీ కుమార్ (ఆంధ్ర పత్రిక) లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నిక అయిన మిఠాయి సుబ్రహ్మణ్యం సింగ్ మాట్లాడుతూ చౌడేపల్లి ప్రెస్ క్లబ్ భవన ఆధునీకరణకు కృషి చేస్తానని సభ్యుల సంక్షేమానికి పాటుపడతానని ఆయన ఈ సందర్భంగా అన్నారు ప్రధాన కార్యదర్శి టి శ్రీనివాసులు ప్రసంగిస్తూ ప్రెస్ క్లబ్ సభ్యులందరూ ఐకమత్యంతో ఉండి చౌడేపల్లి ప్రెస్ క్లబ్ కు మంచి పేరు తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో చౌడేపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ఎన్నాళ్ళు ఈ కష్టాలు..!

నిరుపయోగంగా కూరగాయలు, చేపల మార్కెట్ - రోడ్లపైన అమ్మకాలు సాగించాల్సిందేనా...!

చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం

విశాలాంధ్ర - తడ : పాలకులు మారిన అధికారులు మారిన తడలో కూరగాయల, చాపల అమ్మకదారుల కష్టాలు మాత్రం తీరడమే లేదు.. ఎన్నికల సమయాలలో గొప్పలు , బలే బలే ప్రగల్బాలు పలికే పాలకులు నాయకులు అవసరం తీరాక ఆ మాటని పట్టించుకోవడం లేదు అంటూ స్థానికులు వాపోతున్నారు. వాణిజ్య నగరాలకు దీటుగా శరవేగంగా అభివృద్ధి చెందుతున్న తడ వాణిజ్యవాడల కొలువైన శ్రీ సిటీ సెజ్కు ముఖద్వారం కావడం రాష్ట్ర సరిహద్దు ప్రాంతం కావడం వ్యాపార పరంగా ఈ ప్రాంతంలో విపరీతమైన డిమాండ్ నెలకొంది. ఇప్పటికే చేపల విక్రయాలు కూరగాయల విక్రయాల కొరకు గత ప్రభుత్వ హయాంలో లక్షలాది రూపాయలు వెచ్చించి భవన నిర్మాల సైతం చేసేసారు. కానీ వాటిని వాడుకులోకి తీసుకురావడంలో అధికా రులు పాలకులు విఫలమయ్యారు. ఇప్పటికైనా లక్షలాది రూపా యలతో నిర్మాణం చేసుకున్న భవనాలను ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చేలా దుకాణాలు వినియోగంలోకి తీసుకురావాలని తడ ప్రాంతవాసులు కోరుతున్నారు.

విద్యార్థులకు చిత్రలేఖన పై అవగాహన

విశాలాంధ్ర-కార్వేటి నగరం : కార్వేటినగరం గ్రంథాలయంలో జరుగుతున్నటువంటి వేసవి శిక్షణ శిబిరంలో గురువారం అరికట్ల సుబ్రమణ్యం విశ్రాంతి డ్రాయింగ్ మాస్టర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బొమ్మలు ఏ విధంగా గీయాలి అని తెలియజేశారు. బొమ్మలు వేటలో మెలకువలు నేర్పించినారు. పొడవు, వెడల్పు, ఎత్తు, కొలతలు ప్రమాణముగా తీసుకుని బొమ్మ గీసిన చాలా అందంగా చక్కగా ఏర్పడునని తెలియపరిచారు. పెన్సిల్ తో బొమ్మ వేసి దానికి కలర్స్ వేస్తే అందంగా తయారవుతుందని అవగాహన కల్పించారు. రకరకాల బొమ్మలు వేసి నేర్పించినారు. అందులో భాగంగా నెమలి బొమ్మను వేసి ఆ బొమ్మ ఎలా గీయాలి అనేటువంటి మెలకువలు విద్యార్థులకు నేర్పించినారు. ఈ విధంగా విద్యార్థులు బొమ్మ లు గీయడం వల్ల వారిలోనే సృజనాత్మకత చేతి నైపుణ్యత, బహిర్గత అవుతుందని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి శంకర్ బాబు, రాఘవేందర్ రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

రైతులకు 40 శాతం సబ్సిడీతో వేరుశనగ విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర - కార్వేటినగరం : రైతులందరికీ 40 శాతం సబ్సిడీ పై నారాయణ రకం వేరుశనగ విత్తన పంపిణీ కార్యక్రమం గురువారం రైతు భరోసా కేంద్రంలో వ్యవసాయ అధికారిని హేమలత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ 30 కేజీల బస్తా పూర్తి ధర 2910 రూపాయలు. అందులో సబ్సిడీ 1164రూపాయలు.రైతు కట్టాల్సిన ధర1746 రూపాయలు అని తెలిపారు. మన మండలం నందు అన్ని రైతు భరోసా కేంద్రాల వద్ద వేరుశనగ విత్తనాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతన్నలు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. వేరుశనగ కావాల్సినవారు ఆధార కార్డు జిరాక్స్, రైతు రైతు పట్టాదాన్ని పాసుపుస్తకం జిరాక్స్ తీసుకురావాలని తెలియజేశారు. మిగిలిన వివరాలకి ఏవో ను సంప్రదించాలని కోరారు.

మదర్ థెరీసా ఇంజినీరింగ్ కళాశాలలో క్రికెట్ ఉత్సవాలు

విశాలాంధ్ర - గంగవరం : మండలం లోని మదర్ థెరిస్సా ఇంజినీరింగ్ కళాశాలలో క్రికెట్ ఉత్సవాలు ప్రారంభించి నట్లు కళాశాల అకడమిక్ అడ్వైజర్ రాజేంద్ర రెడ్డి తెలిపారు.అయన మాట్లాడుతూ యువతలో క్రీడాస్ఫూర్తిని నింపడానికి మూడు రోజులపాటు ఈక్రీడలను నిర్వహిస్తున్న ట్లు తెలిపారు. అయితే అనంతపురం,వైఎస్సార్ కడప, కర్నూల్,చిత్తూర్ తదితర జిల్లాలోని విద్యార్థి,విద్యార్థులు పాల్గొంటారని వారి భవిష్యత్తు,యువత భవిశ్యత కోసమే ఈక్రీడఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు కళాశాల చైర్మన్ సునీల్ కుమార్ అన్నారు.

ఆరోగ్యశ్రీ పథకం కింద క్లైయిమ్‌ల జాప్యంపై నెట్‌వర్క్ సమావేశం

విశాలాంధ్ర - తిరుపతి: ఆరోగ్యశ్రీ పథకం కింద క్లైయిమ్‌ల జాప్యంపై నెట్‌వర్క్ ఆసుపత్రుల ఆందోళనకు సంబంధించి కింది విధంగా తిరుపతి జిల్లా గౌరవ కలెక్టర్ అధ్యక్షతన ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ప్రైవేట్ ఆసుపత్రుల మేనేజింగ్ డైరెక్టర్లతో నిర్వహించిన సమావేశం ఈ క్రింది అంశాలపై చర్చించింది: 1. ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులకు ప్రభుత్వం కొంత మొత్తంలో క్లైయిమ్‌లను విడుదల చేసింది. 2. ఆరోగ్యశ్రీ నెట్‌వర్క్ ఆసుపత్రులు పథకం కింద ఆరోగ్య సేవలను నిలిపివేస్తే లబ్ధిదారులు ప్రభావితమవుతారు. 3. పెండింగ్‌లో ఉన్న క్లైయిమ్‌ల విడుదలకు సంబంధించి ప్రిన్సిపల్ సెక్రటరీ ఆఫ్ హెల్త్‌తో చర్చలు కొనసాగుతున్నాయి. ఈ నిధులను విడుదల చేయడానికి ప్రణాళికలు జరుగుతున్నాయి. 4. ఎన్నికల కోడ్‌ను పరిగణనలోకి తీసుకుని, ఆసుపత్రులు ఆరోగ్యశ్రీ సేవలను కొనసాగించాలని అభ్యర్థించారు. క్లైయిమ్ మొత్తంలో 50% విడుదల చేయవలసిన అవసరాన్ని ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీకి తెలియజేయాలని ఆసుపత్రుల యాజమాన్యం గౌరవనీయులైన కలెక్టర్ అభ్యర్థించారు. ఈ అభ్యర్థనను హెల్త్-ప్రిన్సిపల్ సెక్రటరీకి తెలియజేస్తానని నెట్‌వర్క్ హాస్పిటల్స్ ఎండీలకు కలెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమన్వయ అధికారి డా. రాజశేఖర్ రెడ్డి, జిల్లా మేనేజర్ శివకుమార్, సంకల్ప హాస్పిటల్ అధినేత డా. నాగ రాజు డా. అనంత నాగ్, వెంకటరమణ హార్ట్ హాస్పిటల్ యజమాని డా.వెంకట రమణ, సాయి సుధా హాస్పిటల్ యజమాని డా. సుధా రాణి, స్నేహ హాస్పిటల్ యజమాని డా .ఓ.రమేష్, రష్ హాస్పిటల్ డా. శివ కుమార్, అమర హాస్పిటల్ సీఈవో వేణుగోపాల్, రమాదేవి హాస్పిటల్ సీఈవో చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి ఉచిత చదరంగ శిక్షణ

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణం కొత్తపేటలో గల జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 5-15ఏళ్ల మధ్య వయసు గల బాల బాలికలకు ఈ నెల 25వ తేదీ నుంచి వచ్చే నెల 2వ తేదీ వరకు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.30గంటల వరకు ఉచిత చదరంగ శిక్షణ ఇవ్వనున్నట్లు ది చిల్డ్రన్ చెస్ అసోసియేషన్ నిర్వాహకులు అంజూరు బాలసుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. చివరి రెండు రోజులు చదరంగ పోటీలు నిర్వహించి... విజేతలకు బహుమతులు అందజేస్తామని ఆయన తెలిపారు. శిక్షణకు వచ్చే వారు చదరంగ బోర్డు, కాయిన్స్, 200 పేజీల నోట్స్, పెన్, పెన్సిల్, రెడ్ పెన్ తీసుకురావాలని ఆయన సూచించారు. ఈ అవకాశాన్ని బాల బాలికలు వినియోగించుకోవాలని ఆయన కోరుకున్నారు.

వృద్ధులకు అన్నదానం

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటి నగరంలోని రాస్ వృద్ధాశ్రమంలో గంగాధర నెల్లూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కె కృపాలక్ష్మి కుమారుడు భువన్ తేజ్ పుట్టిన రోజు సందర్భంగా గురువారం వృద్ధాశ్రమంలోనే వృద్ధులకు అన్నదానం, పండ్లు స్వీట్లు, పంపిణీ చేశారు. వృద్ధాశ్రమంలో కేక్ ను కట్ చేసి వృద్ధులకు పంపిణీ చేశారు.ప్రతి ఏడాది వృద్ధాశ్రమంలోనే పుట్టినరోజు జరుగుతాయని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాస్ పర్యవేక్షకులు ప్రకాష్ వృద్ధులు పాల్గొన్నారు.

చౌడేపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులుగా మణి సింగ్ శ్రీనివాసులు

విశాలాంధ్ర - చౌడేపల్లి: చౌడేపల్లి మండల ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులుగా మిఠాయి సుబ్రహ్మణ్యం సింగ్ టి శ్రీనివాసులు ఎంపికయ్యారు తొలుత మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు పదవికి ఇద్దరు వ్యక్తులు పోటీ పడగా ఎన్నికలు అనివార్యం అయ్యాయి మిఠాయి సుబ్రహ్మణ్యం సింగ్ (ఆంధ్రప్రభ) ఉత్తరాది హరిప్రసాద్ (నేటి దినపత్రిక సూర్య)ల మధ్య పోటీ నెలకొనగా ఎన్నికలు జరిగాయి మొత్తం 11 మందిలో పదిమంది మిఠాయి సుబ్రమణ్యం సింగ్ అభ్యర్థిత్వాన్ని బలపరిచారు ప్రధాన కార్యదర్శిగా టి శ్రీనివాసులు (విశాలాంధ్ర) ఉపాధ్యక్షుడిగా కూరపర్తి శ్రీనివాసులు (అంతరాత్మ) గౌరవ అధ్యక్షుడిగా ఐఎం రామ్ కుమార్ (ప్రజాసాక్షి) కోశాధికారిగా ఆర్ లక్ష్మీ కుమార్ (ఆంధ్ర పత్రిక) లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సందర్భంగా నూతనంగా ఎన్నిక అయిన మిఠాయి సుబ్రహ్మణ్యం సింగ్ మాట్లాడుతూ చౌడేపల్లి ప్రెస్ క్లబ్ భవన ఆధునీకరణకు కృషి చేస్తానని సభ్యుల సంక్షేమానికి పాటుపడతానని ఆయన ఈ సందర్భంగా అన్నారు ప్రధాన కార్యదర్శి టి శ్రీనివాసులు ప్రసంగిస్తూ ప్రెస్ క్లబ్ సభ్యులందరూ ఐకమత్యంతో ఉండి చౌడేపల్లి ప్రెస్ క్లబ్ కు మంచి పేరు తీసుకొచ్చేందుకు కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో చౌడేపల్లి ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

బోయకొండలో పౌర్ణమి పూజలు

విశాలాంధ్ర - చౌడేపల్లి : మండలంలోని ప్రముఖ శక్తి క్షేత్రమైన బోయకొండ గంగమ్మ ఆలయం నందు పౌర్ణమి పూజలు ఘనంగా నిర్వహించారు చండీ హోమం పేద పండితులచే నిర్వహించారు సుఖ సంతోషాలు సిరిసంపదలతో ఉండాలని తెలిపారు అధిక సంఖ్యలో ఆంధ్ర కర్ణాటక తమిళనాడు రాష్ట్రాల నుంచి పూజలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో ఆలయ ఈవోచంద్రమౌళి చైర్మన్ నాగరాజు రెడ్డి పాలకమండలి సభ్యులు అర్చకులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

నడకను ప్రజలు దినచర్యలో భాగం చేసుకోవాలి

- ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు

విశాలాంధ్ర - తిరుపతి : ఫిట్‌నెస్ ఉండాలన్నా మానసిక ఒత్తిడిని జయించాలన్నా ప్రతి ఒక్కరు నడకను తమ దినచర్యలో భాగం చేసుకోవాలని ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ఆరణి శ్రీనివాసులు కోరారు. ఆధునిక జీవన శైలి కారణంగా ఆహారపు అలవాట్లలో వచ్చిన మార్పులు వల్ల ఊబకాయం పెరిగి అనారోగ్యం కొని తెచ్చుకుంటున్నారని ఆయన అన్నారు. గురువారం ఉదయం బైరాగిపట్టెడలోని బాబు జగజ్జీవన్ రావు పార్క్ లో వాకర్స్ తో కలిసి నడిచారు. యువతతో పాటు సీనియర్ సిటిజన్స్ ఉదయపు నడకలో భాగమయ్యారు. పలువురు వాకర్స్ ఎన్డీఏ కూటమి అభ్యర్థి ఆరణి శ్రీనివాసులును గుర్తు పట్టి ఎంతో ఆప్యాయంగా పలకరించారు. ఎన్నికల్లో మీరు గెలిచి మరిన్ని ఉన్నత పదవులు పొందాలని సీనియర్ సిటిజన్స్ ఆరణి శ్రీనివాసులను ఆశీర్వదించారు. ఎంతో ఉత్సాహంగా నడిచిన ఆరణి శ్రీనివాసులు కాసేపు జిమ్ కూడా చేశారు. అనంతరం బాబు జగజ్జీవన్ రామ్ వాకర్స్ అసోషియేషన్ ఏర్పాటు చేసిన మజ్జిగ ప్యాకెట్స్ ను వాకర్స్ కు ఆరణి శ్రీనివాసులు అందించారు. రోజు కనీసం అరగంట పాటు ప్రతి ఒక్కరూ నడవాలని ఆరణి శ్రీనివాసులు కోరారు. నడక వల్ల శరీరకంగానే కాకుండా మానసికంగా దృఢత్వం పొందటం వల్ల రోజువారి కార్యక్రమాలను ఎటువంటి ఒత్తిడి లేకుండా సులువుగా చేసుకోవడం సాధ్యమని

ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్కాట్ కృష్ణప్రసాద్, ఉదయగిరి రఘు, లీలాకృష్ణమ నాయుడు, జయరాం, చెంగల్రాయలు,గురవయ్య, సుబ్రమణ్యం, రెడ్డయ్య, జమాల్ వల్లి, కుమారస్వామి నాయుడు, వేణు రాయల్, టిడిపి నాయకులు సింగంశెట్టి సుబ్బరామయ్య, గాలి నందా, జనసేన నాయకులు ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణరథంపై పద్మావతి అమ్మవారి సాక్షాత్కారం

విశాలాంధ్ర - తిరుపతి : తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారి వసంతోత్సవాల్లో భాగంగా రెండవరోజు గురువారం ఉదయం స్వర్ణరథంపై ఆశీనులై భక్తులను కటాక్షించారు. ఆలయంలో ఉదయం వైదిక కార్యక్రమాల అనంతరం శ్రీపద్మావతి అమ్మవారి ఉత్సవ మూర్తిని అర్చకులు స్వర్ణరథంపై ఆశీనురాలిని చేశారు.మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని తన్మయత్వంతో నాలుగుమాడ వీధుల్లో రథాన్ని లాగారు. కర్పూర హారతులు సమర్పించి అమ్మవారిని దర్శించుకున్నారు.స్వర్ణరథోత్సవంలో సిఈ శ్రీ నాగేశ్వరరావు, ఎస్ ఇ-2 శ్రీ జగదీశ్వర్‌రెడ్డి, ఆలయ డెప్యూటీ ఈవో గోవింద రాజన్, ఆలయ అర్చకులు బాబుస్వామి, సూపరింటెండెంట్ శేషగిరి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ గణేష్, విశేషసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

స్మార్ట్ సిటీ పనులను వేగవంతం చేయాలి

: కమిషనర్ అదితి సింగ్

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి స్మార్ట్ సిటీ కార్పొరేషన్ ద్వారా చేపట్టిన పనులను వేగవంతం చేయాలని గురువారం స్మార్ట్ సిటీ అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు, పనులు చేపట్టిన కాంట్రాక్టర్లతో తిరుపతి స్మార్ట్ సిటీ ఎం.డి, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ అన్నారు. ఐట్రిపుల్ సి పనులు నెమ్మదిగా నడుస్తున్నాయని, పనులు వేగవంతం చేయాలన్నారు. కచ్ఛపి ఆర్ట్ బ్లాక్ వద్ద ఏర్పాటు చేయబోవు కమాండ్ కంట్రోల్ సెంటర్ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. సిటీ ఆపరేషన్ సెంటర్ పనులపై సమీక్షిస్తూ పనుల వేగవంతంపై దృష్టి సారించాలని, ముఖ్యంగా సిఓసి బిల్డింగ్ పూర్తి చేయడంతో మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం ప్రజలకి అందుబాటులోకి వస్తుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. అదేవిధంగా మల్టి లెవల్ కార్ పార్కింగ్ పనులు, ఇతర పనుల స్థితి గతులపై చర్చించి పనుల వేగవంతానికి కాంట్రాక్టర్లు పని చేయాలని, నిర్మాణాల పనులపై అధికారులు దృషి సారించాలని, ఎప్పటికప్పుడు జరుగుతున్న పనుల వివరాలను తనకు నివేదించాలని తిరుపతి స్మార్ట్ సిటీ కార్పొరేషన్ ఎం.డి, తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ అదితి సింగ్ తెలిపారు. సమావేశానికి ముందు పాత మునిసిపల్ కార్పొరేషన్ కార్యాలయం స్థానంలో నిర్మితమవుతున్న సిటీ ఆపరేషన్ సెంటర్ భవన నిర్మాణ పనులను కమిషనర్ అదితి సింగ్ పరిశీలించారు. ఈ సమావేశంలో సూపరింటెం డెంట్ ఇంజనీర్ తిరుమాలిక మోహన్, అడిషనల్ కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, మునిసిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, డిఈఈ విజయకుమార్ రెడ్డి, ఏయికాం సంస్థ ప్రతినిధి భాలాజీ, ఆఫ్కాన్ సంస్థ ప్రతినిధి రంగస్వామి, మేనేజర్ చిట్టిబాబు, స్మార్ట్ సిటీ సిబ్బంది పాల్గొన్నారు.

పెట్రోల్, డీజిల్‌ను బాటిళ్ళు, క్యాన్‌లలో పట్టరాదు

- జెసి.శ్రీనివాసులు

విశాలాంధ్ర -చిత్తూరు : పెట్రోల్,డీజల్ ను క్యాన్స,బాటిల్స్,డ్రమ్స్ లో పట్టారాదని జిల్లా జాయింట్ కలెక్టర్ పి.శ్రీనివాసులు ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టరేట్ లోని జె సి సమావేశం హాల్ నందు డి ఎస్ ఓ.శంకరన్ తో కలసి పెట్రోల్ డీజిల్ క్యాన్స, బాటిల్స్,డ్రమ్స్ లో పట్టరాదన్న అంశంపై జిల్లాలోని పెట్రోల్ బంక్స్ యజమానులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఉత్తర్వుల మేరకు ఎన్నికల నియమాలు ఉన్నందున చిత్తూరు జిల్లాలోని పెట్రోల్ బంకుల యజమానులందరూ ఓట్ల లెక్కింపు ప్రక్రియ పూర్తి అయ్యినంతవరకు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు ఏ ఒక్క పెట్రోల్ బంక్ నుండి పెట్రోల్, డీజిల్ ను డ్రమ్స్,క్యాన్స్ ,బాటిల్స్ లో పట్టారాదని తెలిపారు. ఎవ్వరైనా అతిక్రమిస్తే కఠిన చర్యలు తో పాటుగా పెట్రోల్ బంక్ లైసెన్స్ రద్దు చేయడం జరుగుతుందన్నారు. తమిళనాడు కర్ణాటక రాష్ట్రాల నుండి పెట్రోలు డీజిల్ తీసుకొచ్చి ఇక్కడ అధిక రేట్లకు అమ్మితే అలాంటి వారి పై క్రిమినల్ కేసులు పెట్టడం జరుగుతుందన్నారు. ఎక్కడైనా పెట్రోల్ డీజిల్ ఇల్లీగల్ గా అమ్మకాలు జరుగుతుంటే ఆ సమాచారాన్ని జిల్లా.పౌర సరఫరాల శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని ప్రజలకు చూచించారు .బ్యాంక్స్, సెల్ టవర్స్ హ్యాండ్లూమ్ వారికి జనరేటర్లకు డీజిల్, పెట్రోల్ అవసరం ఉంటుంది గనుక అలాంటి వారికి సంబంధితా తహశీల్దార్ ద్వారా ఎండాస్మెంట్ లెటర్ తీసుకొస్తే తహశీల్దార్ వారికి ఎన్ని లీటర్ల అవసరమో అంటే వారికి మాత్రమే క్యాన్ లో డ్రమ్స్ లో పట్టించాలని సంబంధిత పెట్రోల్ బంక్ యజమానులకు సూచించారు. ఈ సమావేశంలో పౌరసరఫరాల శాఖ ఏ ఎస్ ఓ శివరామరాజుపెట్రోల్‌బంక్‌లయజమానులుతదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టాన్ని

పటిష్టంగా అమలు చేయాలి

భ్రూణ హత్యలను నివారించండి

- కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ ప్రవీణ్ కుమార్

విశాలాంధ్ర - తిరుపతి : జిల్లాలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టమును పటిష్టంగా అమలు చేయాలని ఉల్లంఘన చర్యలకు పాల్పడిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ మరియు జిల్లా మెజిస్ట్రేట్ ప్రవీణ్ కుమార్ తెలిపారు.గురువారం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టం అమలుపై జిల్లా స్థాయి అడ్వైజరీ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... సమాజంలో స్త్రీ పురుషులు ఇద్దరు సమానమే అని ఆడపిల్లల పట్ల వివక్షత ఉండకూడదు అని తెలిపారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ చట్టాన్ని కటినంగా అమలు చేయడం ద్వారా భ్రూణ హత్యలను నివారించవచ్చని అన్నారు. జిల్లాలో ప్రతి నెల అన్ని స్కానింగ్ కేంద్రాలలో డాక్టర్లు తనిఖీలు నిర్వహించాలన్నారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షలకు పాల్పడుతున్న స్కానింగ్ సెంటర్ల వారి రిజిస్ట్రేషన్ తొలగించడం జరుగుతుందని అన్నారు. స్కానింగ్ సెంటర్లో రిజిస్ట్రేషన్, రెన్యువల్ మరియు ఇతర మోడీఫికేషన్ దరఖాస్తులను ఆన్లైన్లో మాత్రమే స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. అల్ట్రా సౌండ్ స్కానింగ్ మిషన్ మార్చాలన్నా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వారి అనుమతి తప్పనిసరిగా పొందాలని తెలిపారు. ఈ చట్టమును అతిక్రమించిన వారికి రూ.50000 రూపాయలు జరిమానాతో బాటు 3 సంవత్సరాల కఠినమైన శిక్ష లు ఉంటాయని తెలిపారు. జిల్లాలో 215 స్కానింగ్ సెంటర్స్ ఉన్నాయనీ తెలిపారు. లింగ నిర్ధారణ పరీక్షలు జరుగుతున్నాయని సమాచారం తెలిసినవారు 102, 104 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి తెలియజేయవచ్చని తెలిపారు. కావున ప్రజలలో గర్భస్థ పిండలింగ నిర్ధారణ చట్టం పై అవగాహన పెంచేలా కార్యక్రమాలు నిర్వహించాలని వైద్య అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమం లో డీఎంహెచ్ఓ డా. శ్రీహరి, డి ఐ ఓ శాంత కుమారి, దిశా డి.ఎస్.పి కాటమరాజు, గైనకాలజిస్ట్ డా. మాధవి, పీడియాట్రిస్ట్ డా. కిరిటి, రేడియాలజిస్ట్ డా. నాగేశ్వరరావు, డెమో బాబు నెహ్రూ రెడ్డి , డి పి ఎం ఓ శ్రీనివాసరావు ఎన్ జీ ఓ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కపిలేశ్వరాలయంలో

వైభవంగా పత్ర పుష్పయాగం

విశాలాంధ్ర - తిరుపతి : ఉదయం స్వామివారిని సుప్రభాతంతో మేల్కొలిపి, అభిషేకం నిర్వహించారు. ఉదయం 7.30 నుండి 9.30 గంటల వరకు శ్రీ కపిలేశ్వర స్వామివారు, శ్రీ కామక్షి అమ్మవారి ఉత్సవర్లకు నవ కలశ స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, పంచామృతాభిషేకం, చెరుకు రసం, కొబ్బరినీళ్ళు, విబూది, పసుపు, చందనంలతో అభిషేకం చేశారు.ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు పత్ర పుష్పయాగ మహొత్సవం జరిగింది. ఇందులో చామంతి, గన్నేరు, మొగలి, సంపంగి, జాజి, రోజా, తామర, మల్లి, వృక్షి, కనకాంబరంలతో పాటు బిల్వ పత్రం, తులసి, పన్నీరు ఆకులతో స్వామి, అమ్మవార్లకు పత్ర పుష్ప యాగం నిర్వహించారు.ఆంధ్ర, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడుల నుండి దాతలు 3 టన్నులు పుష్పాలు, పత్రాలు విరాళంగా అందించారు. ఇందులో 12 రకాల పుష్పాలు, 6 రకాల పత్రాలు ఉన్నాయి.ఆలయంలో అర్చక పరిచారకుల వల్ల, అధికార అనధికారుల వల్ల, భక్తుల వల్ల ఏవైనా లోపాలు జరిగి ఉంటే వాటికి ప్రాయశ్చిత్తంగా పత్ర పుష్పయాగం నిర్వహిస్తారని అర్చకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో దేవేంద్రబాబు, గార్డెన్ డెప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసులు, ఏఈవో సుబ్బరాజు, సూపరింటెండెంట్ కృష్ణ వర్మ, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.